18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 07 ఫిబ్రవరి 2025 | పేజీలు 15

### గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే
# తొలి ప్రాధాన్యం

## ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకూడదు

**రూరల్ మండల నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ఇళ్లు లేని వారి వివరాలు సేకరించాలని సూచన**

**హౌసింగ్, రెవెన్యూ అధికారుతో మాట్లాడిన ఎమ్మెల్యే సునీత**



**చెన్నె కొత్తపల్లి ( మేజర్ న్యూస్) :** గ్రామాల్లో నెలకొ న్న సమస్యల పరిష్కారానికే తొలి ప్రధాన్యత అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంత పురం రూరల్ మండల పరిధిలోని నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గ్రామాల్లో ఉన్న సమస్యల గురించి ప్రస్తావించారు. గ్రామాల వారిగా ఎలాంటి సమస్యలు ఉన్నాయన్నది ఆరా తీశారు. ఇందులో ప్రధానంగా ఇంటి పట్టాల విషయంపై చర్చించారు. గతంలో అనంతపురం రూరల్ పరిధిలో కొన్ని లేఔట్లలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టారన్నారు. అయితే వాటిలో ఒక్కటి కూడా పూర్తి కాలేదన్నారు. స్థానికులకు ఇళ్ల పట్టాలు దక్కలేదన్నా రు. చాలా మందికి అవసరం లేకపోయినా పట్టాలు ఇచ్చారని... అవి నిరుపయోగంగా ఉన్నాయన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సునీత హౌసింగ్, రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. ఇప్పటికే అలాంటి వాటి జాబితా సిద్ధం చేశామని.. దీనిపై ప్రభుత్వానికి నివేదిస్తామని అధికారులు తెలిపారు. గ్రామాల్లో ఇళ్లు లేని వారి జాబితాను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పారు. మిగిలిన సమస్యలను ప్రధాన్యత వారిగా పరిష్కరిస్తామని తెలిపారు.

- ప్రసంగంతో పోలీస్ అధికారికే ఓ ప్రమోటర్ మస్కా
- బెట్టింగ్ నిర్వాహకులకు చాప కింద నీరులా సహకారం
- రూ.లక్షల్లో బాధితులు ఎవరిని వదలని బెట్టింగ్ బ్యాచ్
- వీక్షకులు అధికంగా ఉన్న యూట్యూబర్స్‌నే వారధిగా మోసాలు



# గ్యాం(గ్)బ్లర్స్!

**అనంతపురం, మేజర్ న్యూస్ :**

### మోసం.. మోసం.. మోసం ఇది

**నయవంచను మించిన పెద్ద మోసం. వెలిగే దీపంలో ఆముదం పోసినట్లు ఆశ చూపినట్లుగా చేసే మోసం. ఆడడం మొదలు పెట్టారా మీ జీవితాలు సంక నాకినట్లే. ఎవరిని వదలడం లేదట. వీక్షకులు అధికంగా ఉన్న యూట్యూబర్స్ నే వారధిగా పక్కా మోసాలు చేస్తారు. అత్యధికంగా వీక్షకులు ఉన్న ఆ యుట్యూబర్స్ ఆ బెట్టింగ్ ఆటలను ప్రమోట్ చేయడంతోనే అలా ఆట మొదలవుతుందట**




**ఏంటి ఈ ఆట.. ఏంటి ఆ గ్యాంబ్లింగ్..!!**

ఈ బెట్టింగ్ ఆటలో రకరకాల ఆటలు ఉంటాయి. ఆసక్తి కలిగి ఆడాలనే తపన ఉన్నవారినే టార్గెట్ చేస్తారట. మొదట ఆటలోనే గెలిపించి కాసింత ధనాశ చూపిస్తారు. అక్కడి నుండి మొదలు మొదట ఆడిన వారు ఆడుతూనే ఉంటారు ఏ స్థాయికి ఆడతారంటే లోపల చినిగిపోయిన ఇన్నర్ డ్రాయర్ కొనుక్కోవడానికి కూడా డబ్బులు లేనంతగా ఆర్థికంగా చితికి పోవడం ఖాయమట. "మేజర్ న్యూస్" దృష్టికి ఎందరో బాధితులు తమ సమాచారాన్ని బయటపెట్టవద్దని తామంతా మోసపోయిన వారిమేనని, తమ లాగా మరొకరు మోసపోకుండా అందరికీ అన్ని వర్గాలకు తెలిసేలా అసలు వ్యవహారాలను ఈ బెట్టింగ్ వల్ల కలిగే నష్టాలను బయటపెట్టాలని ఎందరో ఎందరో మేజర్ న్యూస్ ను వేడుకుంటున్నారు. మేజర్ న్యూస్ కు సమాచారం అందించిన బాధిత కుటుంబాల వివరాలు ఇలా.. అనంత నగర బస్టాండ్ సమీపంలోని రాజహంస అపార్ట్మెంట్ దగ్గర ఒక వ్యక్తి ఏకంగా ఈ బెట్టింగ్లో మునిగిపోయి కాల్చుకొని చనిపోయాడు. మరొకరు అనంతనగరానికి అనుకొని ఉన్న కళ్యాణ దుర్గం రోడ్డులోని ఓ వివాహిత మహిళ ఇతర మహిళలకు సంబంధించిన

02



# సమస్యలపై "సై"నికులు..

## ప్రజాక్షేత్రంలో ఎమ్మెల్యే ప్రసాద్‌కు చేదోడుగా అధ్యక్ష సైన్యం...

**కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కసరత్తులు...**

**నేరుగా నిత్య పర్యటనలతో సమస్యలకు చెక్**

**అనంత ప్రజల మన్ననలు పొందుతున్న త్రి నేతలు..**

04





### ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న
# ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమానులు

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలవ్యాప్తంగా ఆఖరుకు గ్రామాల్లో కూడా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు పుట్టగొడుగుల్లా వెలిసాయి. 5 నిమిషాలలో 8 ప్లేట్లు అందిస్తాము ఒక్కొక్క ప్లేటు 50 రూ అంటే 5 నిమిషాలలో 400 ఒక్కో బిర్యాని ఒక్కోలా రేటు 130నుంచి 180రూ. ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కొంతకాలం పని చేసి నాకు ఏమి తక్కువ నేనుకూడా షాప్,బేకరి పెట్టి నేను దోచుకుంటా. ఇంకా కొంతమంది పరిగి మండలం చాలా విశాలంగా ఉంది.ఎదో విధంగా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఏర్పాటు చేసి భారీగా రెండు ఫ్లెక్సీలు. ఆ ఫ్లెక్సీలు చిన్నపిల్లలను యువతను పెన్షన్ తీసుకునే వారిని

మిగతా 03

### ఒక్కో రిజిస్ట్రేషన్ కోసం లక్షల్లో ఖర్చు

**రైటర్ల దోపిడీకి తట్టుకోలేక బెంబేలుతున్న జనం**

**రైటర్ ఫీజు మాటున మరో 5 వేల దాకా దండుకుంటున్న వైనం**

**రోజు గ్రూప్ 10 నుంచి 20 లక్షల దాకా జేబులు నింపుకుంటున్న దస్తావేజు దాఖరులు**

**ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయ తీరిది**





## ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో
# రైటర్ల దందా

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణం దుర్గ నగర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి స్నేహితుడు కొనుగోలు చేసిన భూమి కోసం రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి ఓ రైటర్ ను సంప్రదించారు. రిజిస్ట్రేషన్ కావలసినవన్ని కరెక్ట్ గానే ఉన్నాయి. ఐనా లో ఫీజు (సబ్ రిజిస్టర్) పేరుతో ఏకంగా రూ.40000 డిమాండ్ చేయడమే కాకుండా రైటర్ ఫీజు కింద మరో 5 వేల రూపాయలు డిమాండ్ చేయడంతో ఆ వాక్కయ్యే పరిస్థితి ఏర్పడింది. ఇదేమని ప్రశ్నిస్తే ఎక్కడ ఇబ్బందులు పెడతారోనన్న భయంతో అడిగినంత ఇచ్చుకొని రిజిస్ట్రేషన్ చేయించుకునే పరిస్థితి ఇక్కడ నెలకొంది. గొట్లూరుకు చెందిన మరో వ్యక్తి తన తండ్రి పేరిట ఉన్న స్థలాన్ని తనతో పాటు తన సోదరుని పేరుతో రిజిస్టర్ చేయించుకునేందుకు సంప్రదించారు. ఆ రైటర్ ఏకంగా రూ.37000 డిమాండ్ చేయడంతో కంగు తినే పరిస్థితి ఏర్పడింది. అంత డబ్బు పెట్టుకోలేని ఆ పేద వ్యక్తి ఓ సీనియర్ రైటర్ ను సంప్రదిస్తే కేవలం రూ.12000 లకే రైటర్ ఫీజుతో కలిపి రిజిస్ట్రేషన్ చేయించారు. రైటర్ల మధ్యనే దోపిడీలో ఎంత వ్యత్యాసం ఉందో ఇట్టే అర్థమయిపోతోంది. ఇది ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నిత్యం జరుగుతున్న దస్తావేజు దారుల దోపిడీలపర్వం. గత కొన్నేళ్లుగా దోపిడీ సంస్కృతి ఉండగా అయిదారులుగా

మిగతా 3లో

## గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించిన డా నిరీష, డా రాజు



కనేకల్లు, మేజర్ న్యూస్ : స్టేమితో గుండెకు భరోసా కల్పిస్తూ గుండె సంబంధిత వ్యాధులపై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు గుండెకు సంబంధించిన వ్యాధులపై డాక్టర్ నీరిష డాక్టర్ రాజు ఆధ్వర్యంలో సిబ్బందికి ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు నిరీష రాజు మాట్లాడుతూ గుండెపోటుకు గురి అయిన వారికి మొదటి గంట సమయం చాలా కీలకమైనది అన్నారు. వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తే ఇక్కడి డాక్టర్లు పరీక్షించి 45 వేల రూపాయల విలువగల టెంట్లోటో ప్లాన్ ఇంజక్షను ఉచితంగా అందించి ప్రాణాలను కాపాడుతామన్నారు. ఇంకా మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి రిపేరు చేయడం జరుగుతుందన్నారు ఇప్పటివరకు కనేకల్ సిహెచ్‌సి నందు 14మందికి ఈ ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలను కాపాడినామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హర్షవర్ధన్, అబ్బాస్, సలాం సిబ్బంది శ్రీహరి, సిద్దేశ్వరి, కాసింపిరా, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడుచే గర్భవతులకు అన్నవితరణ



కనేకల్లు, మేజర్ న్యూస్ : మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భవతులకు గురువారం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం తహశీల్దార్ ఫణికుమార్ ఎస్సై చేతుల మీదుగా ప్రారంభించారు. మండలం దూర గ్రామాల నుండి వచ్చిన గర్భవతులకు భోజనం సదుపాయం కల్పించినందుకు ఎంతో ఊరట కలిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చిన గర్భవతులకు పరిసర ప్రాంతాల్లో రుచకరమైన హెూటల్ లేనందున ఇబ్బందికరంగా ఉండేది గురువారం మాల మహానాడు ఆధ్వర్యంలో గర్భవతులకు భోజన సదుపాయం కల్పించినందుకు ఈ లోటు తీరింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిరీష, ఆశా వర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎంపీడీవో



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కెజీబివి పాఠశాల విద్యార్థినిలకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాలని పాఠశాల ప్రిన్సిపల్ కు ఎంపిడిఓ దివాకర్, ఈవోఆర్డి వెంకటనాయుడు, పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తెలియజేశారు. గురువారం అనంత రూరల్ మండలం కురుగుంట గ్రామం పంచాయితీలోని కెజీబివి పాఠశాల, పిహెచ్ సీ, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్1 పంచాయితీ కార్యదర్శి యు.హిదయతుల్లాతో కలసి సందర్శించి విద్యార్థులతో భోజన , సదుపాయాల గురించి ఆరా తీశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఎంపీడీవో మాట్లాడుతూ కెజీబివి హస్టల్లో విద్యను అభ్యసించే విద్యార్థులందరు బాగా చదువుకోవాలని ,ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని విద్యార్థులకు తెలియజేశారు. హస్టల్లో ఏమైన సమస్యలు ఉన్నాయని కళాశాల ప్రిన్సిపాల్‌ను అడుగగా, హస్టల్లోని చెత్త వేయడానికి ఇబ్బందులు ఉన్నాయని ఆ సమస్యను పరిష్కరించాలని ప్రిన్సిపాల్ ఎంపిడిఓను కోరగా తప్పకుండా ఆ సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. అనంతరం వారు విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనం పరిశీలించి వాటీని రుచి చూశారు. బోజనం తింటున్న విద్యార్థులను మీకు రోజు రుచికరమైన భోజనం అందిస్తున్నారని అడగంతో రోజు మంచి రుచికరమైన భోజనమే అందిస్తున్నారని తెలిపారు. పిహెచ్ సి కేంద్రంలోని గదులను వారు పరిశీలించి అక్కడ నిర్వహించే వైద్యంపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్ సి పరిసరాలు ఆపరిశుభ్రంగా ఉండడంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ తెలిపారు.

# అనుమతి లేనిదే ధర్నాలు చేపట్టరాదు

**- శాంతి భద్రతలకు విఘాతం కల్పించొద్దు**

**- అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి**

**- మీడియా సమావేశంలో అర్బన్ సీఐ జయానాయక్**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోకుండా ధర్నాలు, రాస్తారోకో, నిరసన లు చేపట్టి , శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ జయానాయక్ హెచ్చరించారు. స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్లో గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కొంతమంది ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేస్తున్నారని, అదీ కాకుండా ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రధాన రహదారుల్లో రాస్తారోకో, ధర్నాలు చేస్తూ ఒకవైపు రోగులకు మరోవైపు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రజల శాంతి భద్రతలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ, అవాంఛనీయ సంఘటనల నిర్మూలన కు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. అంతే కాకుండా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణంలో చోరీల నియంత్రణకై ఆల్ మర్చెంట్ అసోసియేషన్, జువెలరీ దుకాణాదారులు మరియు ఇతరత్రా వ్యాపారులు తమ తమ షాపుల ముందు, ఆర్థిక స్థోమత ఉన్న ప్రజలు కూడా పోలీసులకు సహకరించే క్రమంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పట్టణంలో 450 సీసీ కెమెరాలు ఉన్నాయన్నారు. ఇందులో కొన్ని పనిచేయడం లేదని తెలిసిందన్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల వారు కూడా సీసీ కెమెరాలు పనిచేసేలా సిద్ధం చేసుకోవాలని కోరారు. వ్యాపార దుకాణాదారులు కూడా కేవలం షాపుల వైపు మాత్ర మే కాకుండా రోడ్డు వైపు కనబడేలా కెమెరాలు బిగించు కోవాలన్నారు. పట్టణ నలువైపులా ప్రధాన రహదారులతో పాటు మండలంలోని 29 గ్రామాల్లోని ప్రధాన రహదారుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయదలచుకున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అన్నారు. అలాగే ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న పాత్రికేయులు సైతం శాంతి భద్రతల కోసం కీలకపాత్ర పోషించాలని కోరారు. నాణ్యానికి ఒకవైపు మాత్రమే కాకుండా రెండో వైపు కూడా ఆలోచించి, ప్రజలకు మేలు కలిగే విధంగా, అవగాహన పొందేవిధంగా వార్తలు ఉండాలన్నారు. రేపటి పౌరులుగా భావిభారత నిర్దేశకులైన యువత ముఖ్యంగా విద్యావంతులు శాంతి భద్రతల కు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాలరాజు పాల్గొన్నారు.

# గ్యాం(గ్ )బ్లర్స్ !!

▸▸ మొదటి పేజీ తరువాయి

ద్వాక్రా మొత్తాలను బెట్టింగ్లో పెట్టి ఓడిపోయి ఇప్పటికీ ఆమె పడుతున్న పాట్లు అన్నీ కాదు. అలాగే ఓ ప్రముఖ తెలుగు దినపత్రికకు చెందిన( ఏపీ కాదు పక్క రాష్ట్రం) సబ్ ఎడిటర్ గా పనిచేస్తున్న ఓ నాయుడి కుమారుడు ఆ బెట్టింగ్ లో లీనమై ఏకంగా రూ.18 లక్షలు కుటుంబానికి తెలియకుండా పోగొట్టుకుని అప్పుల పాలయ్యాడు. ఇలా చెప్పుకుంటూ పోతే సందు గొందులోనూ ఈ మహమ్మారి బెట్టింగ్ బ్యాచ్ వల్ల ఎందరో ఎందెందరో వారి వారి జీవితాలను సర్వ నాశనం చేసుకుంటున్నారని తెలిసింది. తెలిసే ఇంతమంది ఉంటే తెలియని ఉన్నత స్థాయిలో ఉన్న అధికారులు ఎందరో ఊహించుకోవడమే కష్టంగా ఉంది. ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓ రెవెన్యూ ఉన్నతాధికారి ఆన్లైన్లో ఆ ఆట ఆడుతూ అడ్డంగా మీడియాకు దొరికిపోయాడు. ఇది కూడా ఆ గ్యాంబ్లింగ్ బ్యాచ్ ఆ ఉన్నత రెవెన్యూ అధికారికి వేసిన ఎరగా అనంతవాసులు, పలువురు బాధిత కుటుంబాలు సైతం చర్చోప చర్చలుగా చర్చించుకున్నారు.

### పోలీసు అధికారికే ఓ ప్రమోటర్ మస్కా

ఇటీవల జిల్లా పోలీసు అధికారులు బెట్టింగ్ వల్ల కలిగే నష్టాలను ప్రజలందరికీ తెలియజేసేందుకు సోషల్ మీడియా ప్రమోటర్స్ తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రజలను చైతన్యం కలిగించే విధంగా పోలీసు ఉన్నతాధికారి అద్భుత ప్రసంగం చేశారు. ఆ అధికారి ప్రసంగాన్ని మెచ్చుకుంటూనే అక్కడే సమావేశానికి వచ్చిన ఓ సోషల్ మీడియా ప్రమోటర్ తాను సైతం ఏమి తీసిపోను అన్నట్లుగా చేసేదంతా చేసి బెట్టింగ్ బ్యాచుకు పూర్తి సహాయ సహకారాలు ఎప్పటికప్పుడు ఆ గ్యాంబ్లింగ్ ఆటలను ప్రమోట్ చేస్తూ బెట్టింగ్ ఆడొద్దని ప్రసంగం చేయడంపై పలువురు పెదవి విరిచారు. మరికొందరు ఇతగాడి వ్యవహారం ఆ ఉన్నత పోలీసు అధికారికి తెలియదా ఇలాంటి వారిని ఆదిలోనే గుర్తించి చర్యలు తీసుకుంటే ఆ గ్యాంబ్లింగ్ బ్యాచ్‌ని కూడా కట్టడి చేయవచ్చు కదా అని తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్యాంబ్లర్స్ కు సంబంధించి మరింత అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు మరో కథనంతో 'మేజర్ న్యూస్' పాఠకుల ముందుకు వస్తుందని తెలియజేస్తున్నాము.





### అహుడ చైర్మన్ టిసి వరుణ్

# అద్భుత నిర్ణయం..

**మహిళల ఆత్మగౌరవం కాపాడేందుకు టాయిలెట్ల నిర్మాణానికి శ్రీకారం...**

**మెట్రో నగరాల తరహాలో అత్యాధునిక టాయిలెట్లు ఏర్పాటు..**

**అహుడ అధికారులతో కలిసి పాయింట్లు పరిశీలన**

**ప్రమాణ స్వీకారం రోజు ఇచ్చిన మాట నిలుపుకుంటున్న టీసీ వరుణ్**

**కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న మహిళలు**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంత నగరం రోజురోజుకీ విస్తరిస్తున్న కొద్ది అనంత నగరంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో అనంతపురం నగరానికి రాకపోకలు సాగిస్తున్నారు. వీరిలో మహిళలు కూడా అత్యధిక సంఖ్యలో ఉన్నారు. అనంత నగరానికి వివిధ పనుల నిమిత్తం వచ్చి వెళ్లే మహిళలే కాదు నగరంలో నివాసం అంటూ వివిధ పనులపై రాకపోకలు సాగించే మహిళలు కూడా కాలకృత్యాలు తీర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆత్మగౌరవాన్ని చంపుకోలేక ఆరోగ్యాల పైకి తెచ్చుకుంటున్నారు. ఈ పరిస్థితి ఒక మహిళలదే కాదు విద్యాసంస్థలకు వెళ్లి వచ్చే విద్యార్థినీలది కూడా. ఇలా వేల సంఖ్యలో ఆడబిడ్డలు ఇబ్బంది పడుతున్నారు. వారి ఇబ్బంది గతంలో జనసేన అధ్యక్షులు టీసీ వరుణ్ దృష్టికి అర్జీల రూపంలో అనేక సందర్భాల్లో వచ్చింది. అహుడ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన రోజే వరుణ్ మన ఇంటి ఆడబిడ్డ లైన మహిళల కొరకు మెట్రో నగరాల తరహాలో అత్యాధునిక టాయిలెట్లు నిర్మిస్తామని మాట ఇచ్చారు.

### ఇచ్చిన మాట నిలుపుకుంటున్న టీసీ వరుణ్..

మాట ఇచ్చారో.. చేసి తీరుతారు.. ఇది జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై ప్రజలకు ఉన్న ప్రగాఢ నమ్మకం. పవన్ కళ్యాణ్ సేవా నిరీతిని.. రాజకీయ చిత్తశుద్ధిని పుణికి పుచ్చుకున్న జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టీసీ వరుణ్ ఆయన బాటలోనే పయనిస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం పదవి ప్రమాణ స్వీకారం చేసి వంద రోజులు కూడా గడవకముందే ఇచ్చిన మాట మేరకు అనంతపురం నగరంలో ప్రత్యేకంగా మహిళలకు అత్యాధునిక వసతులతో మెట్రో నగరాల తరహాలో టాయిలెట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

### కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న మహిళలు..

మహిళల ఆత్మగౌరవం కాపాడడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని అహుడా చైర్మన్ టి సి వరుణ్ స్పష్టం చేశారు. మహిళల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికోసం అహుడ ఆధ్వర్యంలో అనంత నగరంలో పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం అహుడ అధికారులతో కలిసి చైర్మన్ వరుణ్ అనంత నగరంలోని వివిధ రద్దీ ప్రాంతాలలో పర్యటించారు. ఎక్కడైతే మహిళలకు టాయిలెట్లు అత్యవసరమో గుర్తించారు. ప్రత్యేకంగా లేడీస్ టాయిలెట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో పలువురు మహిళలు టీసి వరుణ్ కు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు మహిళల కు అండగా నిలుస్తుందని.. త్వరలోనే టాయిలెట్ల నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో కూడా లేడీస్ టాయిలెట్లు నిర్మిస్తామని మీడియాకు తెలిపారు. కార్యక్రమంలో అహుడ సెక్రెటరీ గౌరీ శంకర్, ఎగ్జిక్యూట్ ఇంజనీర్ దుష్యంత్, ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ ఇషాక్, సర్వేయర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న

# ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ యజమానులు

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆకర్షించేలా చికెన్,ఆహార పదార్థాలు ప్రింట్ చేపిస్తారు రాత్రి సమయంలో మెరిసిపోయేలా లైటింగ్స్ ఏర్పాటు చేయటం వీరి ప్రత్యేకత. తెల్లవారుజామున హిందూపురం పోవాలే కావాల్సిన మెటీరియల్ తీసుకోనీ ఇద్దరిని పనిలో పెట్టుకొని కావలసిన బియ్యం తక్కువ ధరకు సమకూర్చుకోవటం వీరి ప్యాషన్. ఒకసారి పరిగి మండలంలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు బేకరీలు పరిశీలిస్తే నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు బేకరీలు గోబీ సెంటర్లు ఏర్పాటు చేసుకొని కల్తీ ఫుడ్ సెంటర్లు పలు రకాల మాంసాహార ఐటమ్స్ ఆహార ప్రజలకు నట్టేట ముంచేస్తున్నారు.

మండల వ్యాప్తంగా కల్తీ ఆహారం రాజ్యమేలుతుంది వీటిలో అనుమతులు ఎన్ని ఉన్నాయో లేదో కూడా అధికారులకు తెలుసో తెలీదో అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఎవరైనా తీవ్ర అనారోగ్యంతో హాస్పిటల్ పాలు అయితే నామమాత్రంగా చెకింగ్ చేసి ఇంకోసారి ఇలా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పి వెళ్లిపోవడం ఏమి జరగలేదన్నట్టుగా మళ్లీ హోటల్స్ ప్రారంభించడం మండల వ్యాప్తంగా నాణ్యతలేని చికెన్ తక్కువ ధరకు తీసుకోవడం నిన్నటిది మొన్నటిది ఒక్కోసారి ఒకవారం క్రితంవి కూడా వాడుతారు చెడిపోయిన చికెనును వెనీగరులో ముంచి వాటి వాసన కస్టమర్లకు తెలియకుండా చేయటం చికెను రైస్ చేసేటప్పుడు చెడిపోయి తెల్లగా మారిన చికెనుకు ఆరెంజ్ కలరును వాడి రంగును మార్చేయటం ఆ కలరును చేతిలో వేసుకుని ఒక నిమిషం తరువాత కడిగితే ఆ కలరు వారం రోజులవరకు పోదు సోయా సాస్ రేటు ఎక్కువ కాబట్టి దానిలో నీరు కానీ10 రోజుల క్రితం కాగి కాగి మరరిగిన నూనెతో కలిపి వాడుతారూ ఏ షాపులోనూ మంచి నూనె వాడరు పామాయిలు తప్ప ఏదీ కళాయిలో అన్నం అంటుకుపోకుండా ఎక్కువగా పామాయిలును వాడి తొందరగా లేటు లేకుండా పదార్థాన్ని కస్టమర్లకు అందిస్తున్నారు.

ఇలాంటి ఆహారం తీసుకోవడం వల్ల శరీరం పైనే కాకుండా మనసు పైన కూడా ప్రభావం చూపిస్తుంది ఫాస్ట్ ఫుడ్ లో విటమిన్లు ఖనిజాలు వంటి పోషకాలు లేకపోవడం వల్ల దీనిని ఎక్కువగా తినటం వల్ల మానసిక ఉల్లాసం ఉత్సాహం మితిమీరిన ఫాస్ట్ ఫుడ్ తింటే డిప్రెషన్ వెళ్లే అవకాశం ఉందని ధూమపానం మత్తుమందులు మాదిరిగానే జంక్ ఫుడ్ తినడం కూడా వ్యసనంలో మారిపోతుంది అంతేకాదు మనిషి మాదకద్రవ్యంతో సమానంగా దుష్ప్రభావాన్ని సైతం చూపుతూన్నాయి.

వీటిలో ఉండే పాలిష్ చేసిన పోషకాలు తీసివేసిన పిండి పదార్థాలు అత్యంత త్వరగా శరీరంలోకి కొవ్వు పెరిగి రక్తనాళాల్లో కొవ్వు పదార్థాలతో కప్పబడి దీని వల్ల గుండెపోటు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చిన్నపిల్లలు అనేక రోగాల బారిన పడే అవకాశం ఉంది ఇలాంటి ఆహారం తినడం వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి రానే వస్తుంది ఒకసారి అధికారులు ఆలోచన చేసి ఇలాంటి వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని మండల వ్యాప్తంగా మారుమూల గ్రామాల్లో ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంట్టర్లు పరిగి కోడిగేనహల్లి బేకరీలలో ప్లాస్టిక్ కవర్లతో కప్పబడిన రకరకాల జంక్ ఫుడ్లను తినటం వల్ల అభం శుభం తెలియని చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారు ఈ విషయంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు వీరి ఆగడాలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని మేధావులు కోరుకుంటున్నారు.

## ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రైటర్ల దందా

▸▸ మొదటి పేజీ తరువాయి

రైటర్లు అవినీతి అక్రమ దోపిడీ పెచ్చు మీరు పోతోంది. కాయగూరల మార్కెట్లోని మున్సిపల్ కాంప్లెక్స్ లో రిజిస్ట్రేషన్ కార్యాలయం మారిన తర్వాత రైటర్ల దోపిడీకి అంతులేకుండా పోతుంది. ఇక్కడ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఒత్తిళ్లు లేకపోవడంతో అటు రైటర్లు ఇటు కార్యాలయ అధికారుల అవినీతి అక్రమాలు పెచ్చు మీరి పోతున్నాయి. రైటర్లు ఉండే గదులకు గుడ్విల్ ఇచ్చామన్న నేపంతో గుడ్ విల్ పేరు చెప్పుకొని భారీ ఎత్తున జనాలు నుంచి అవినీతి దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. రైటర్ల దోపిడి పర్వానికి గురికాక తప్పని పరిస్థితి రిజిస్ట్రేషన్ కు వెళ్లే క్రయవిక్రయదారుల్లో ఎదురవుతోంది. ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రోజు రైటర్ల అక్రమార్జనతో 10 నుంచి 20 లక్షల రూపాయలు దాకా వెనకేసుకొస్తున్నట్లు క్రయవిక్రయదారుల ద్వారా తెలుస్తోంది.

### రోజు 40 నుంచి 50 దాకా రిజిస్ట్రేషన్లు..

జిల్లాలో హిందూపురం తర్వాత అత్యధికంగా రిజిస్ట్రేషన్లు జరిగే ప్రాంతం ధర్మవరం. ఇక్కడ క్రయవిక్రయాలు జోరుగా సాగుతుంటాయి. 40 నుంచి 50 రిజిస్ట్రేషన్లు జరుగుతూ ఉంటాయి. ఎదురుగా భావించిన రైటర్లు రిజిస్ట్రేషన్ విషయంలో ఏ చిన్న తప్పు పొర్లిన వాటిని సాకుగా తీసుకొని క్రయవిక్రయ దారులను భయపెట్టే కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. ఎక్కడ రిజిస్ట్రేషన్ నిలిచిపోతే అమ్మినవారి నుంచి ఎటువంటి ఇబ్బందులు వస్తాయో నన్న భయంతో ఎంతైనా ఖర్చు కానీ రిజిస్ట్రేషన్ అయ్యేలా చూస్తే మీరు అడిగినంత ఇచ్చుకుంటామని పేర్కొనడంతో రిజిస్ట్రేషన్ కు రైటర్లు ఉపకరిస్తారు. క్రయవిక్రయదారుల నిస్సహాయతను వారి డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని సబ్ రిజిస్టర్ పేరు చెప్పుకొని భారీ ఎత్తున డిమాండ్ చేస్తూ అందులో అధిక భాగం నొక్కేస్తున్నట్లు తెలుస్తోంది.

### రైటర్ల ఫీజు కింద మరో రూ.5000 డిమాండ్..

సబ్ రిజిస్టర్ పేరు చెప్పుకొని దండుకోవడమే కాకుండా రిజిస్ట్రేషన్ స్టాంపులను సిద్ధం చేసినందుకు ఒక్కో రిజిస్ట్రేషన్ నుంచి రూ 5వేల రూపాయల వరకు డిమాండ్ చేసి గుంజుకుంటున్నట్లు కొనుగోలు దారుల ద్వారా తెలుస్తోంది. గతంలో రూ.వెయ్యి రూపాయల నుంచి 1500 రూపాయల వరకు తీసుకుంటుండగా ప్రస్తుతం మున్సిపల్ గదులలో అద్దె ఎక్కువుందంటూ ఏకంగా రూ 5000 రూపాయల వరకు రైటర్లు పిజు కింద వసూలు చేస్తుండడంతో దిక్కుతోచని పరిస్థితి కొనుగోలుదారులు ఏర్పడింది. ఈ లెక్కన ఒక రిజిస్ట్రేషన్ చేయాలంటే ఒక్కోచోట స్థలం రేటు కంటే రిజిస్ట్రేషన్ ఖర్చు అధికంగా వస్తుండడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లిన జనానికి ముక్కున వేలేసుకునే పరిస్థితి నెలకొంటోంది.

### లోఫీజ్ (సబ్ రిజిస్టర్ కోసం) అంటూ అక్రమ వసూళ్లకు తెర..

రిజిస్ట్రేషన్ కోసం సదరు కార్యాలయానికి వెళ్ళగానే ఆ రైటర్ల నుంచి మొదటి వచ్చే పదం లో ఫీజు. అదే సబ్ రిజిస్టర్ ఫ్లీజ్ అన్నమాట. సబ్ రిజిస్ట్రార్కు సెంటు లెక్కన ఒక రేటు ఎకరాల చొప్పున మరో రేటు వసూలు చేయడంతో పాటు ఆ రిజిస్ట్రేషన్ లో ఏమైనా పొరపాటు ఉంటే అంతకు మూడింతలు డిమాండ్ చేయడం రైటర్లకు పరిపాటిగా మారింది. ఒక స్థలం రిజిస్ట్రేషన్ చేయాలంటే సెంటుకు 2000 నుంచి 5000 రూపాయల వరకు ఎకరాకు 10 వేల రూపాయల నుంచి నుంచి లక్ష రూపాయల వరకు దండుకుంటున్నట్లు తెలుస్తోంది.

### ఎన్డీఏ కూటమి కన్నెత్తి చూడకపోవడమే కారణమా..

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ కార్యాలయం వైపు దృష్టి సారించలేదు. గత ప్రభుత్వాలు నెలవారి రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉండేవి. కూటమి ప్రభుత్వం వాటి వైపు చూడకపోవడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అక్రమాలకు దందాలకు అంతులేకుండా పోతుందన్న ఆరోపణలు వ్యక్తమౌతోంది. కూటమి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ కార్యాలయ దందాపై దృష్టి పెట్టి అక్కడ జరుగుతున్న అన్యాయాలను అరికట్టకపోతే ఆ దందా అక్రమాలు అవినీతిలో వారికి వాటా ఉందన్న అనుమానాలు వ్యక్తమయ్యే అవకాశాలు లేకపోలేదు.

### అవినీతిలో ఆ అధికారికి వాటా ఉన్నట్లేనా?..

ధర్మవరం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి అక్రమాల దందా భారీ ఎత్తున కొనసాగుతుండగా వాటిని అరి కట్టడంలో అధికారి ఉదాసీన వైఖరి అవలంబించడం చూస్తుంటే క్రయ విక్రయ దారుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు కూడా ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయం పై ప్రత్యేక దృష్టి పెట్టకపోతే అవినీతికి కేరాఫ్ గా అవకాశం లేకపోలేదు అంటూ పలువురు క్రయ విక్రయదారులు పేర్కొనడం గమనార్హం.

## సిమెంట్ రోడ్ల పటిష్టతను పరిశీలించిన .. క్వాలిటీ కంట్రోల్ అధికారులు

**లత్తవరం, లత్తవరం తండా రోడ్లను పరిశీలించిన డిఈఈ రవీంద్ర కుమార్**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని లత్తవరం, లత్తవరం తండా గ్రామాల్లో ఉపాధి నిధులతో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న సిమెంట్ రోడ్ల పటిష్టతను గురువారం అనంతపురం క్వాలిటీ కంట్రోల్ డిఈఈ రవీంద్ర కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నుంచి చిన్న ముష్టూర్ కు వెళ్లే దారి వరకు నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డు పటిష్టతను అనంతపురం నాణ్యత నియంత్రణ డిఈఈ రవీంద్ర కుమార్ పంచాయతీరాజ్ జేఈఈ రవీంద్రతో కలిసి తనిఖీ చేశారు. అదేవిధంగా లత్తవరం తండా డీలర్ వెంకటేష్ ఇంటి నుంచి నిర్మించిన సిమెంటు రోడ్డు ను అనంతపురం క్వాలిటీ కంట్రోల్ డిఈఈ రవీంద్ర కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సేకరించిన నమూనాలను అనంతపురం కేంద్రంగా ల్యాబ్ లో పరిశీలించి వారం రోజుల్లో రోడ్డు పటిష్టత, నాణ్యత ప్రమాణాలకు సంబంధించి ఫలితాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప, ఉప సర్పంచ్ వంకలపాటి లక్ష్మీ, క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామి కళ్యాణ పత్రిక విడుదల



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన శ్రీ బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా కళ్యాణోత్సవం పత్రికలను గురువారం గుమ్మనూరు నారాయణ విడుదల చేశారు. గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు అయన సోదరుడు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ అలయ ఈఓ రామాంజినేయులు అద్యక్షతన కళ్యాణ పత్రికలు ప్రారంభించారు. అనంతరం అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలు సందర్భంగా భక్తులు ఎటువంటి ఇబ్బందులు మౌళిక సదుపాయాలు పరివేక్షించారు. అంతేకాకుండా అలయ పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు టీడీపీ పట్టణ అద్యుక్షులు యంకే చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు చిన్నరెడ్డి యాదవ్, రంగస్వామి రెడ్డి యాదవ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా, రమేష్, ప్రతాప్, మద్దిలేటి అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి ఆర్థిక సహాయం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : స్థానిక ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి చదువుకున్న పాఠశాలకుబడి రుణం తీర్చుకుందాం అనే కార్యక్ర మంలో భాగంగా గురువారం పూర్వ విద్యార్థి, మరియు పదవి విరమణ పొందిన రాజన్న రూ. 5000ల ఆర్థిక సహాయం ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ మరియు ఎస్ఎంసి చైర్మన్ రుద్రయ్యకు అందించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల కమిటీ చైర్మన్ రుద్రయ్య, పూర్వ విద్యార్థి మరియు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు రాజన్నను అభినందించారు.

## రోడ్డు నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వం మండల వ్యాప్తంగా మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సిమెంటు రహదారుల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని, నిర్మాణాలు పూర్తయిన రోడ్ల నాణ్యత ప్రమాణాలు పరిశీలించేందుకు చర్యలు చేపట్టినట్లు అనంతపురం క్వాలిటీ కంట్రోల్ డిఈఈ రవీంద్ర కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని నెరమెట్ల లో సిమెంట్ రోడ్లు నాణ్యత ప్రమాణాలను డిఈఈ రవీంద్ర కుమార్, పంచాయతీరాజ్ జేఈఈ రవీంద్ర తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంచాయతీరాజ్ జెఈఈ రవీంద్ర మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన ప్రాంతాల్లో రూ. 15లక్షల ఉపాధి నిధులు వెచ్చించి సిమెంటు రోడ్ల నిర్మాణ పనులు పూర్తిచేసినట్లు తెలిపారు. రోడ్ల నాణ్యతను పరిశీలించేందుకు అనంతపురం నుంచి క్వాలిటీ కంట్రోల్ అధికారులు వచ్చినట్లు, అందులో భాగంగానే క్వాలిటీ కంట్రోల్ డిఈఈ రవీంద్ర కుమార్ రోడ్ల పటిష్టతను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అనంతపురం కేంద్రంగా సేకరించిన నమూనాలను ల్యాబ్ లో పరిశీలించి వారం రోజుల్లో నాణ్యతకు సంబంధించి ఫలితాలు వెల్లడిస్తామని క్వాలిటీ కంట్రోల్ డిఈఈ రవీంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కృష్ణయ్య, క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.

**GUNTAKAL MUNICIPALITY**

e-procurement Tender Notice

Roc.No. 929/General Funds/2024/E3 dated: 06.02.2025

| S.No | e-Tender Notice No | No of works | Estimate Cost in Lakhs |
|---|---|---|---|
| 1. | 10/2024-25/GENERAL FUNDS/E3 dated:06.02.2025 4th call | 4 | Rs. 40.60 |
| 2. | 12/2024-25/GENERAL FUNDS/E3 dated:06.02.2025 4th call | 1 | Rs. 80.60 |
| 3. | 18/2024-25/GENERAL FUNDS/E3/2 dated:06.02.2025 2nd call | 2 | Rs. 14.50 |
| 4. | 19/2024-25/GENERAL FUNDS/E3/2 dated:06.02.2025 2nd call | 1 | Rs. 19.60 |
| 5. | 20/2024-25/GENERAL FUNDS/E3/2 dated:06.02.2025 | 2 | Rs. 7.85 |

Further details can be seen at e-procurement market place i.e., www.tender.apeprocurement.gov.in

Commissioner,
Guntakal Municipality

**కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కసరత్తులు...**

**అనంత ప్రజల మన్ననలు పొందుతున్న త్రినేతలు..**

# సమస్యలపై సైనికులు







అక్కడ ఇక్కడ ఎక్కడైనా సరే అనంతపురం అర్బన్ పరిధిలో సమస్య ఎక్కడున్నా పరిష్కారమే లక్ష్యంగా సై అంటూ సైనికుల్లా ప్రజాక్షేత్రంలోకి దూసుకుని పోతున్నారు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్. నియోజకవర్గాన్ని ఆ ప్రాంత ప్రజలను అభివృద్ధి చేయాలనే తపన. పట్టుదలకు అంతే సహకారం అందిస్తున్నారు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్. ఆ అధ్యక్షుడే తన వద్ద ఉన్న సైన్యాన్ని ఓ అస్త్రంలా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాసేవ చేస్తున్న టిడిపి నాయకుడు రాయల్ మధు లాంటి నాయకులను సైతం నేరుగా ప్రజల్లోకి వదులుతూ నిత్య పర్యటనలతో ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తిస్తూ చెక్ పెడుతున్నారు. నమ్మి ఓటేసిన ప్రజలకు, నమ్మకంగా టికెట్ కేటాయించిన పార్టీకి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కసరత్తులు చేస్తూ ఉండడం పై అనంత ప్రజలు ఆ త్రినేతలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**అనంతపురం, మేజర్ న్యూస్ నెట్వర్క్**

**ఏడాదిలోపే ఎన్నో సమస్యలకు ఇలా పరిష్కారం...**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా దగ్గుబాటి వెంకటప్రసాద్ గెలిచిన మొదటి రోజు నుండే అనంత ప్రజల నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తున్నారనడంలో సందేహమే లేదు. రోడ్లకు ప్యాచ్ వర్క్ మొదలు, అర్ధాంతరంగా పలు డివిజన్లలో ఆగిపోయిన రోడ్ల కు సైతం మోక్షం కలిగించాడని చెప్పవచ్చు. అంతేకాదు నగరపాలక సంస్థలో అవినీతి, అక్రమాలను తనదైన శైలిలో నిలుపుదల చేశాడు. మూగజీవాలకు ఆపరేషన్ చేయకుండా చేసినట్లుగా దోచుకుంటున్న ప్రజా సొమ్మును కాపాడడంతో జంతు ప్రేమికుల నుండి సర్వత్రా హర్షం వ్యక్తం అయింది. అనంత నగరాన్ని అద్భుతమైన అభివృద్ధి పథంలో నడిపించాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే ప్రసాద్ పడుతున్న పాట్లు అన్నీఇన్ని కాదు. బడి, గుడి, మసీదు,చర్చి, ఆఖరికి స్మశానవాటికలలో సైతం సమస్య ఉందని తెలిస్తే చాలు నేరుగా ఒక సామాన్యుడిలా ఆ ప్రాంతానికి వెళ్లి సమస్యను తెలుసుకొని తక్షణ పరిష్కారానికి కృషి చేయడం పై అనంత ప్రజానీకం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇంతే స్థాయిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అనంత నగరాన్ని అభివృద్ధి వైపు నడిపించాలని అదే పార్టీ శ్రేణులు సైతం ప్రసాద్ పనితీరుపై ఆనందం వ్యక్తం చేస్తున్నాయి.



అధ్యక్ష సహకారం అమోఘం ప్రజాక్షేత్రంలోకి ప్రజా సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కారమే లక్ష్యంగా దూసుకుపోతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపా టి వెంకటప్రసాద్ కు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ అందిస్తున్న సహకారం అమోఘం. అర్బన్ ఎమ్మెల్యే ప్రసాద్ కు పెద్దలంటే ఉన్న గౌరవం, చిన్న వారిపై ఉన్న ప్రేమను రాగానే తాము అందించే సహకారంలో భాగమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంటున్నారు. ప్రజలకు సేవ చేయా లనే తపన ప్రసాదులో అధికంగా ఉందని అదే తమకు నచ్చిందని, ప్రజల మనసును దోచుకు ని కూటమి పార్టీకి మంచి చేయాలని ఆయన సంకల్పా నికి తమ అండ దండ ఎప్పుడు ఉంటుందని తెదేపా జిల్లా అధ్యక్షుడు అంటున్నారు.






వెల్డన్ మధు.. అన్న అన్న అన్న... మీ మాటే నాకు వేదవాక్కు. మీరు ఆదేశించండి. ఆ ప్రజా సమస్య ఎంతటిదైనా ఓ సేవా కార్యక్రమంలా తన వంతు పరిష్కారానికి ఎల్లవేళలా ముందుంటానంటూ ఆ అధ్యక్షుడు, అర్బన్ ఎమ్మెల్యేకు ఓ నిజ సైనికుడిలా పనిచేస్తూ మధు వెల్డన్ అనేలా ప్రజల మనసును దోచుకుంటున్నాడట టిడిపి నాయకుడు నడిమి వంక, 40వ డివిజన్ రాయల్ మధు.











## అనంత డొక్కా సీతమ్మ
# నిర్మల మురళి..

### వేలాది మందికి అన్నదానం.. వందలాది మందికి నిత్యవసర సరుకులు పంపిణీ..

**అమ్మ నిర్మల సేవా నిరతి.. తండ్రి మురళి కృష్ణ దాతృత్వం పుణికిపుచ్చుకున్న కుమారుడు కవిన్ ఆదిత్య**





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అన్న దానం అంటే.. అర్ధరాత్రి అయినా అపరాత్రి అయిన వండి వడ్డించే అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ నే గుర్తుకొస్తారు. అంతటి ప్రేమైక్య మూర్తిని ఆదర్శంగా తీసుకున్న నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ నిర్మల మురళి వేలాది మందికి అన్నదానం చేసి.. చేస్తూ.. అనంత డొక్కా సీతమ్మ నిర్మల మురళీగా కొనియాడబడుతున్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో పీజీ పూర్తి చేసి డాక్టరేట్ పొంది, ప్రొఫెసర్ గా పని చేస్తున్నప్పటికీ.. సేవ చేసేందుకు సమయం సరిపోకపోవడంతో ఆ ఉద్యోగానికి స్వస్తి పలికి తన పూర్తి సమయాన్ని సేవ కార్యక్రమాలకే కేటాయించారు. 2018 ఫిబ్రవరి 7వ తేదీన నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఇప్పటివరకు 773 సేవ కార్యక్రమాలను నిర్వహించారు. వేలాదిమందికి అన్నదానం చేశారు. పూట గడిచేందుకు కూడా ఇబ్బందుల్లో ఉన్న వందలాది కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. అలాగే పదికి పైగా పేద కుటుంబాల్లో వివాహాలకు ఆర్థిక సహాయంతో పాటు వివాహ సామాగ్రిని సరుకులను అందజేశారు. కరోనా సమయంలో దాదాపు 60 కుటుంబాలకు రెండు సంవత్సరాలపాటు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఉగాది, వినాయక చవితి, దసరా, రంజాన్ వంటి పర్వదినాల్లో పేదలు సంతోషంగా భోజనం చేయాలన్న సంకల్పంతో పిండి వంటల సామాగ్రిని అందించారు. డి ఎన్ టి బాయ్స్ విద్యార్థులకు ఉచితంగా ఒకటిన్నర సంవత్సరం పాటు ట్యూషన్స్ చెప్పించారు. హాస్టల్ విద్యార్థులకు విద్య సామాగ్రి పంపిణీ చేశారు. ఒంటరి మహిళలకు, భర్త చనిపోయిన వారికి పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చేయూతనందించడంతోపాటు నూతన వస్త్రాలు అందించారు. చలికాలంలో దుప్పట్లు పంపిణీ, వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. దాతల సౌజన్యంతో పాటు తన భర్త మురళీకృష్ణ ప్రోత్సాహం, కుమారుడు కవిన్ ఆదిత్య సహకారంతో ఇంతటి సేవా కార్యక్రమాలు నిర్వహించే భాగ్యం తనకు లభించిందని నిర్మల మురళి పేర్కొన్నారు.

**అమ్మ సేవా నిరతి.. తండ్రి దాతృత్వం పుణికిపుచ్చుకున్న కుమారుడు కవిన్ ఆదిత్య..**



భవన నిర్మాణ రంగంలో ఎంతో బిజీగా ఉండే ప్రముఖ కాంట్రాక్టర్ పురుషోత్తమ మురళీకృష్ణ సేవ కార్యక్రమాలకు చేయూత నివ్వడంలో ముందు వరుసలో ఉంటారు. ఆధ్యాత్మిక చింతన మెండుగా ఉన్న ఆయన అనేక దేవాలయాల అభివృద్ధికి గుప్త దానాలు చేశారు. నిత్య సురభి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలకు అవసరమైన ప్రతి సందర్భంలోనూ ఆర్థిక చేయూతనందిస్తూ నిర్మల మురళికి అండగా నిలిచారు. అమ్మ నిర్మల మురళి సేవనిరతిని, తండ్రి పురుషోత్తమ మురళీకృష్ణ దాతృత్వాన్ని పుణికిపుచ్చుకున్న కుమారుడు కవిన్ ఆదిత్య బెంగళూరులో విద్యాభ్యాసం చేస్తున్నప్పటికీ.. తల్లిదండ్రుల సంకల్పానికి వాస్తవ రూపం ఇస్తున్నాడు కవిన్ ఆదిత్య.

# రేషన్ పంపిణీలో గందరగోళం

## - అక్కంపల్లి పంచాయతీలో ఏ నెలలో ఏ తేదీల్లో రేషన్ పంపిణీ చేస్తారో తెలియని పరిస్థితి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీలో రేషన్ పంపిణీ లో గందరగోళం నెలకొంది. ఈ పంచాయతీలో ఏ నెలలో.. ఏ తేదీలలో ప్రజలకు రేషన్ పంపిణీ చేస్తారో అర్థం కాని పరిస్థితి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పంచాయతీలో టిడిపి నాయకుడికి రేషన్ షాపు కేటాయించారు. అయితే ఈ రేషన్ షాప్ ద్వారా మొదట్లో ప్రతినెల ఒకటి నుంచి ఏడో తేదీ వరకు తన ఇంట్లోనే పంచాయతీ ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న రేషన్ ను కార్డుదారులకు పంపిణీ చేశారు. గత రెండు నెలలుగా 1,2,3 తేదీలలో పంచాయతీ ప్రజలకు రేషన్ పంపిణీ చేయగా, ప్రస్తుత నెల ఫిబ్రవరి ఆరో తేదీ ముగుస్తున్న ఇంతవరకు పంచాయతీలో ప్రజలకు రేషన్ పంపిణీ జరగలేదు. డీలర్ ని అడిగితే ఎమ్మార్వో ఏం డి యు ఆపరేటర్ ను పంచాయతీకి పంపించలేదని, మరో రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని చెబుతున్నారు. గత కొన్ని నెలలుగా ఈ పంచాయతీలో రేషన్ పంపిణీ అర్హులైన కార్డుదారులకు సమాచారం చేరవేయకపోవడంతో రేషన్ సరుకులు సక్రమంగా అందక నష్టపోతున్నారని ప్రజలు తెలియజేస్తున్నారు. కార్డుదారులకు కంది బేడలు, చక్కర సక్రమంగా అనడం లేదని సమాచారం. దీనిపై విజిలెన్స్, లేదా పౌరసరఫరాల, రెవిన్యూ అధికారులు పంచాయతీ పరిధిలోని ప్రజలను ఇంటింటికి వెళ్లి గత రెండు, మూడు నెలలుగా రేషన్ పంపిణీ వివరాలను విచారిస్తే మరిన్ని నిజాలు వెలుగులోకి వస్తాయి.

# ఫ్యామిలీ డాక్టర్ ద్వారా రోగుల ముంగిటికే వైద్య సేవలు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్:దీర్ఘకాల వ్యాధి గ్రస్తులు, మంచానికే పరిమితమైన రోగు లు, సీజనల్ వ్యాధుల కు గురైన వారికి స్థానికంగా ప్రభుత్వం ఉచిత వైద్య సేవలు అందించడా నికి ప్రభుత్వం కుటుంబ వైద్యుడు కార్యక్ర మాన్ని చేపట్టిందని, గురువారం మండల పరిధిలోని గాండ్లవారిపల్లి లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ముదిగుబ్బ పి. హెచ్.సి వైద్యాధికారి రాజేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురు వ్యాధిగ్రస్తులకు రక్త పరీక్షలు నిర్వహించారు. మరి కొందరికి మందులు పంపిణీ చేశారు. గర్భవతులు బాలింతలకు రక్త పరీక్షలు నిర్వహించి వారు ఎదుర్కొనే పౌష్టికాహార లోప నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ఆహారం గురించి వివరించారు. క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించాలని, నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తేజ నాయక్, రామానుజన్ రెడ్డి, ఏఎన్ఎం గంగాదేవి, సుగుణ, లక్ష్మీదేవి, గాయత్రి 104 సిబ్బంది పలుకు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో గౌనిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రియాజ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మార్చి లో జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఎలా ఉత్తీర్ణత కావాలి అనే అంశాల పైన తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థుల విద్యార్థులకు వివరించారు. ఇంతవరకు పాఠశాల జరిగిన పరీక్షల్లో మార్కులు తెలియజేశారు. తమ పిల్లల్ని ఇంటి వద్ద పరీక్ష సమయంలో దగ్గరవుతున్న బాగా చదివించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారం మోసం చేసిన వ్యక్తిని తహశీల్దార్ ముందు బైండోవర్



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఇరిగేపల్లి గ్రామంలో గంగమ్మకు చెందిన మంగళ సూత్రాన్ని మెరుగు పేరుతో తీసుకొని బీహార్ యువకుడు దీపక్ కుమార్ సాహూ 10 గ్రాముల బంగారాన్ని కాజేయడంతో పోలీసులు గురువారం తహసిల్దార్ సుబ్బారావు ముందు బైండోవర్ చేశారు. గతంలో చేసిన పొరపాటును మళ్లీ చేయబోనని మండల మెజిస్ట్రేట్ ఎదుట ఒప్పుకున్న తర్వాత సొంత పూచికత్తుపై విడుదల చేసినట్లు పోలీసులు తెలిపారు.

# పరీక్షలకు పూర్తి సన్నద్ధం కావాలి

## - బీసీ వసతి గృహాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

## - పదో తరగతి విద్యార్థుల ప్రేరణ శిక్షణ తరగతులలో జిల్లా బిసి సంక్షేమ శాఖ డిడి కుష్బూ కౌఠారి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సమయం దగ్గర పడుతుందని... విద్యార్థులకు ఫిబ్రవరి నెల చాలా కీలకమని, సమయాన్ని వృధా చేయకుండా బాగా చదువుకొని పరీక్షలకు పూర్తి సన్నద్ధం కావాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి సూచించారు. గురువారం కళ్యాణ దుర్గం పట్టణంలో బిసి బాలికల కళాశాల హాస్టల్ లో కళ్యాణదుర్గం డివిజన్ కు సంబంధించి పదో తరగతి విద్యార్థులకు సంబంధించి ప్రేరణ- శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూకొఠారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్స్ లో 647 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. పదో తరగతి విద్యార్థుల్లో భయాందోళనలను తొలగించడానికి... పరీక్షల్లో మంచి మార్కులు రావడానికి ఎలా చదువుకోవాలని అంశాలపై జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ప్రేరణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి వసతి గృహాల వార్డెన్ కు



ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు కచ్చితంగా ఉత్తీర్ణత సాధిస్తామని నమ్మకంతో చదువుకోవాలన్నారు. అనంతరం క్రియేటర్ కృష్ణ ప్రేరణ కలిగించారు. అనంతరం విద్యార్థులు ఇంగ్లీషు, గణితము, సైన్సు సబ్జెక్టుల పైన ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చారు. ఎస్ఆర్ శంకరన్ వన రుల కేంద్రాన్ని డిడి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గంగాద్రి, బీసీ హాస్టల్స్ వార్డెన్లు రాజశేఖర్ నాయుడు, పద్మావతి, అరుణ, ఓబులమ్మ, నాగరాజు, సత్యనారాయణ, ఆదినారాయణ, సతీష్, అశ్వత, టీచర్లు రవీంద్ర, అరవింద్, సత్య ప్రసాద్, వెంకటేష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# జల వనరులు సద్వినియోగం చేసుకోవాలి

## - వైవిఆర్ ప్రాజెక్ట్ నుండి నీటి విడుదల

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : కరువుకు నిలయమైన రాయలసీమలో ఉన్న కొద్ది జల వనరులు సద్వినియోగం చేసుకోవాలని గురువారం యోగివేమన జలాశయం నుండి కుడి కాలువకు నీటిని విడుదల చేసిన సందర్భంగా తెలుగుదేశం నాయకులు పేర్కొన్నారు. నిత్యం అతివృష్టి, అనావృష్టి బారిన పడే రైతాంగానికి ఆదుకోవడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందన్నారు. గత ఖరీఫ్ సీజన్లో కరువు బారిన పడ్డ ముదిగుబ్బ మండలాన్ని కరువు మండలం గా ప్రకటించడం జరిగిందన్నారు. ఖరీఫ్ సాగు చేసింది రైతులు తీవ్రంగా నష్ట పోయారని, ఉన్న వ్యవసాయ బావుల కింద సాగు చేసిన పంటలు ఆశాజనకంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెరువుల కింద, వ్యవ సాయ బావుల క్రింద పంట సాగు చేసిన రైతులను ఆదుకోవడానికి అడవి బ్రాహ్మణ పల్లి వద్ద గల యోగి వేమన రిజర్వాయర్ లో ఉన్న 70 క్యూసెక్కుల నీరును కుడి కాలువ ద్వారా బోధ నాంపల్లి వరకు గల చెరువులను నింపడానికి విడుదల చేయడం జరిగిందన్నారు. దొరిగల్లు ఒకటి రెండు చెరువులు, కొడవండ్లపల్లి, బూధనాంపల్లి, చిత్ర వారి పల్లి చెరువు లకు సాగు, తాగునీరు



అవసరాలు తీర్చడానికి ఈ నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. .ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ప్రభాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మనో హర్, బాబి, సూర్య శేఖర రాజు, తుమ్మల సూరి, నారాయణ స్వామి, ఆనంద్, గుంజేపల్లి త్రిలోక్, కిష్టా, యోగివేమన రిజర్వాయర్ చైర్మన్ జేపీ నాయుడు, వైస్ చైర్మన్ శివయ్య, ఇరిగే షన్ అధికారులు ఎస్ ఈ విశ్వనాథ్ రెడ్డి, ఈ ఈ రాము, ఏఈఈ కృష్ణకుమార్, పలువురు టీడీపీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బాబా శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం..

## - కలెక్టర్ టీఎస్ చేతన్.. - చిత్రావతి నది సుంద్రీకరణ పనులు చేపట్టాలి.. ఎమ్మెల్యే పల్లె సింధూర

## - 10 లక్షల మంది వచ్చే అవకాశం.. ట్రస్టు ప్రతినిధులు

పుట్టపర్తి మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో ఈ ఏడాది శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని శాఖలు అధికా రులు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శత జయంతి వేడుకలకు సంబం ధించి ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, శ్రీ సత్య సాయి ట్రస్టు సేవా సభ్యుల ప్రతినిధులు రోమల్, చలం, షష్టి, ఎమ్మెల్యే సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ లో జరిగే సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలలో ఎలాంటి పొరబాట్లు జరగకుండా మీ విధులు నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. విమానాశ్రయం, ఆర్టిసి బస్టాండు, చిత్రావతి నది సుంద్రీకరణ పనులు, మొబైల్ టాయిలెట్స్, రవాణా సేవలు, తాగునీరు, మెడికల్ క్యాంపులు, ఏర్పాటు చేసుకోవాలని, రహదారి నిర్మాణాలు నాణ్యతగా ఉండాలన్నారు. ధర్మవరం రైల్వే స్టేషన్, పుట్టపర్తి రైల్వే స్టేషన్ లలో భక్తులకు కావలసిన వసతులు కొరకు ముందుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వానికి నివేదికలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ తాత్కాలిక ఆశ్రయాలు, వసతి, మరుగుదొడ్లు , నీటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని, వివిధ



ప్రదేశాలలో హెలిప్యాడ్లు నిర్మించాలని, విఐపి లకు ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు. పుట్టపర్తి పట్టణ పరిసరాల్లో బస్సుల వరకు తాత్కాలిక బస్టాండ్ లను ఏర్పాటు చేయాలని,ధర్మవరం రైల్వే స్టేషన్ల నుండి పుట్టపర్తి బస్ స్టేషన్ కు రవాణా శాఖ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి పట్టణంలోని అన్ని రహదారులను, పడమటి గేటు రహదారిని నిర్మించాలన్నారు. చిత్రావతి నది, బుక్కపట్నం చెరువులో సుందరీకరణ పనులు చేపట్టాలని తెలిపారు. శ్రీ సత్య సాయి ట్రస్ట్ సేవాదళ్ ప్రతినిధులు మాట్లాడుతూ జయంతి వేడుకలకు దాదాపు పది లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ప్రపంచ దేశాల నుంచి అనేకమంది రాయబారులు, దేశంలోని వివిధ రాష్ట్రాల గవర్నర్లు, రానున్నారన్నారు. అన్ని శాఖల అధికారులు, ట్రస్ట్ సభ్యులు కలిసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# అమ్మాయిల చదువు అభివృద్ధికి అడుగులు..



అగళి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పీ.బ్యాడిగెర గ్రామంలో జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని నాగ మల్లేశ్వరి, ఇ ఓ ఆర్ డి పద్మ, రెవిన్యూ ఇన్స్ పెక్టర్ గుర్రన్న హాజరయ్యారు. మడకశిర ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని నాగ మల్లేశ్వరి మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద వారిని కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరిది అన్నారు. ఆగళి మండలాన్ని బాల్య వివాహాలు లేని మండలముగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఆర్ డి టి మహిళా అభివృద్ధి విభాగం టీం లీడర్ ఆదినారాయణ మాట్లాడుతూ ఆర్ డి టి సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ శాఖలతో కలసి ముందస్తు చర్యగా అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి పిల్లలకు , తల్లిదండ్రులకు ప్రస్తుత సమాజంలో పిల్లలకు ఉన్న సమస్యల పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి మహిళా అభివృద్ధి విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ప్రధానోపాధ్యాయులు యోగేస్వరుడు, ఉపాధ్యాయులు ఆరాధ్య, నబిరసూల్, శ్రీదేవి, గోపాల్, వి. ఆర్. ఓ.కుమారి, వెల్ఫేర్ అసిస్టెంట్ రిప్కారాని, వైద్య సిబ్బంది ఇందిర, ఆర్ డి టి కౌన్సిలర్ నాగమణి,అంగనవాడి కార్యకర్తలు చిన్నారులు పాల్గొన్నారు.

# తాగునీటి బోర్లకు మరమ్మతులు



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గౌడనహల్లి గ్రామ పంచాయతి పరిధిలో ఉన్న జమ్మానిపల్లి, తురకవాండ్ల పల్లి గ్రామాలలో తాగునీటి బోర్లు గత కొన్ని రోజులుగా పైపులు చిలుము పట్టి నీరు అధికంగా వృధా అవుతున్న విషయం స్థానిక ప్రజలు సర్పంచ్ పుట్టప్ప హనుమంతరాయప్ప దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన గురువారం చిలుము పట్టిన పైపులను తొలగించి, వాటి స్థానంలో నూతన పైపులు అమర్చి గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య ను తీర్చారు .ఇరు గ్రామాలలో తాగునీటి సమస్య తీరడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ హనుమంతరాయప్ప, గ్రామస్తులు, పాల్గొన్నారు

# గర్భిణులకు అన్నదానం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతివారం ఆస్పత్రికి వచ్చే గర్భవతులకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 82 మంది మహిళలకు ఉచిత%శీ%గా పౌష్టికాహారం అందించారు. ప్రతి వారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది..కరణం రమానందన్ తల్లి పేరు మీద మాతృమూర్తులకు, గర్భిణిలకు భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ మిత్ర మండలి పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ

కదిరి, మేజర్ న్యూస్ :హార్ట్ టు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం కదిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాత బ్రహ్మానందం రెడ్డి సహకారంతో 116 మంది విద్యార్థులకు ఎగ్జామ్స్ కీట్స్ పంపిణీ చేసినట్లు సంస్థ అధ్యక్షులు మూడే రవినాయక్ తెలిపారు. మార్చి నెలలో జరగబోయే పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం నాయక్ ప్రధానోపాధ్యాయులు మురళి, శ్రీనివాస్, వెంకటరమణ, లక్ష్మీదేవి, గణిత ఉపాధ్యాయుడు రవి నాయక్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# అడవులను అగ్ని బారి నుంచి కాపాడుకుందాం..

## – పుట్టపర్తిలో అధికారుల ర్యాలీ...




పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలోని అటవీ ప్రాంతాలను అగ్ని భారీ నుంచి కాపాడుకుందామని జిల్లా అడవి శాఖ అధికారి చక్రపాణి పేర్కొన్నారు. అడవికి నిప్పు–మానవాళికి ముప్పు అనే నినాదాలతో విద్యార్థులు జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ర్యాలీ నిర్వహించారు. గురువారం ఉదయం పట్టణంలోని సత్యం దేవాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు చిన్నపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి అటవీశాఖ, అగ్నిమాపక, పోలీస్ శాఖ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ప్రతి సంవత్సరం అడవులు కొందరి చేష్టల మూలంగా అగ్నికి ఆహుతి అవుతున్నాయని, అడవులను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని కోరుతూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండులో విద్యార్థులు, మూడు శాఖల అధికారులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి చక్రపాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అడవులను కాల్చడం వల్ల వేల సంఖ్యలో ఉన్న వృక్షజాతులు నశించిపోతాయని, వాటి స్థానంలో ముళ్లకంపులు పెరిగా అవకాశం ఉందని, అటవీ ప్రాంత సరిహద్దు గ్రామాల ప్రజలకు, యువకులకు అడవులు అగ్నికి ఆహుతి కాకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. కొంతమంది ఆకతాయిల మూలంగా జనవరి ప్రారంభం నుంచి అటవీ ప్రాంతాలు అగ్నికి ఆహుతి కావడం జరుగుతుందని, అడవులకు నిప్పు పెట్టడం వల్ల సమీప ప్రాంతాలలో కల పంటలు, మామిడి వృక్షాలతో పాటు ఇతర చెట్లు దహించకపోతున్నాయని, ఇప్పటికైనా అటవీ ప్రాంత సమీపంలో గల ప్రజలలో మార్పులు రావాలని కోరారు. అటవీ ప్రాంతాలకు నిప్పు పెట్టే వారిని గుర్తించి వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని అటవీ శాఖ అధికారి పేర్కొన్నారు

# రహదారి భద్రత మాసోత్సవాలపై అవగాహన



తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గురువారం విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని కదిరి ఎంవిఐ వరప్రసాద్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే వాహనాలను నడపాలని, వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ను ధరించాలని సూచిం చారు. అలాగే పాఠశాలకు సంబంధించిన బస్సులను కండిషన్లో ఉంచుకోవాలని, వాహనానికి సంబంధించి పత్రాలను వాహనం లోని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరిమితికి నుంచి పిల్లలను బస్సుల్లో తరలించే రాదని తెలియజేశారు. అనంతరం ఆటో డ్రైవర్లతో కలిసి ర్యాలీ నిర్వహించగా, అనంతపురం స్పెషల్ కోర్టు జడ్జి కె శివశంకర్ పాల్గొన్నారు. రహదారి భద్రత మసోత్స వాలపై కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇండోర్ స్టేడియం నిర్మాణానికి భూమిపూజ



గాండ్లపెంట, మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో గురువారం బ్యాడ్మింటన్ క్రీడకు సంబంధించిన ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల వక్తలు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్దారెడ్డి, ఎంఈఓ కృష్ణ నాయక్, పాఠశాల కమిటీ చైర్మన్ రెడ్డే నాయక్, దోనకొండ ఆనంద్, అక్రమ్, సికిందర్, సిద్దారెడ్డి, పీడీలు పాపారాయుడు, హరి, ఉపాధ్యాయలు ముంతాజ్ అలీ, గంగాధర్ పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ జయప్రదం చేయండి

## – ఎంపీడీవో అంజనప్ప



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ జయప్రదం చేయాలని ఎంపీడీవో అం జనప్ప తెలిపారు. గురు వారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి 15 నుంచి ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని తెలియజేశారు. తడి చెత్త ,పొడి చెత్త పోగుచేసి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుబ్బారెడ్డి, మాధవ రెడ్డి, ఏపిఎం వెంకట నారాయణ, ఏపీవో చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# దళితులపై కులవివక్షను చూపడం దారుణం

## – కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ., అన్నమయ్య.



రొళ్ల మేజర్ న్యూస్ : భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటికి గ్రామాలలో దళితులపై కొంత మంది కుల వివక్ష చూపుతున్నారని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, అధ్యక్షులు అన్నమయ్య తెలిపారు. మండల పరిధిలోని మల్లినమడుగు గ్రామంలో గురువారం వారు దళితులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దేశానికి స్వాతంత్రం వచ్చి76 సంవత్సరాలు అయినప్పటికీ మల్లినమడుగు గ్రామం లో ఇప్పటికి దళితులపై కుల వివక్ష చూపడం దారుణం అన్నారు. ఈ కుల వివక్ష పై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కెవిపి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, అధ్యక్షులు అన్నమయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ రుణాల దరఖాస్తు గడువు 12 వరకు పొడిగింపు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర బీసీ, కాపు, రెడ్డి, క్షత్రియ, ఓబిసి, కమ్మ కార్పొరేషన్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆయా కులాల ప్రజలకు మంజూరు చేయనున్న సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు గడువును ఈనెల 12 వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడి ద్వారా ఆదేశాలు అందాయని అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ఆయా కులాల యువతి యువకులు గమనించి సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఘనంగా కొల్లాపూర్ మహాలక్ష్మి సమేత శ్రీ పేట వెంకటరమణ స్వామి హనుమంత వాహనం పురవీధుల్లో ఊరేగింపు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : శ్రీ పేట వేంకటరమణ స్వామి బ్రహ్మోత్సవంలో భాగంగా మూడవ రోజు కొల్లాపుర్ మహాలక్ష్మి సమేత శ్రీ పేట వెంకటరమణ స్వామి హనుమంత వాహనం పై హిందూపురం పురవీధుల్లో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పురవీధులలో ప్రజలు స్వామివారిని దర్శించుకుంటూ స్వామి వారి కృపకు పాత్రుల య్యారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచండి

## – ఎమ్మెల్యే పల్లె సింధూర...



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర విద్యాశాఖ అధికారులకు సూచించారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే పల్లె సింధూర గురువారం సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, డీఈవో కిష్టయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరూ పేద కుటుంబాలకు చెందిన వారేనని, వారికి కార్పొరేట్ తరహాలో నాణ్యమైన విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఉందని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్లు ,ఫర్నిచర్ తో పాటు విద్యార్థుల రికార్డులను భద్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎంఈఓ లకు, ప్రధాన ఉపాధ్యాయులకు ఉందనీ ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది జరిగే పదో తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా విద్యాశాఖ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, నియోజకవర్గంలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే విధంగా తగిన సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఎక్కడ డ్రాప్ ఔట్స్ ఉండకూడదని అందుకు విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులకు విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పించి విద్యార్థులను సక్రమంగా బడికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల నాణ్యమైన బోధన ప్రభుత్వ పాఠశాలలోనే ఎక్కువ లభిస్తుందని అర్హత ఉన్న ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటారనే విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యా శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ బడులే మిన్న అనే విధంగా పుట్టపర్తి నియోజకవర్గం లో విద్యాశాఖ పనిచేయాలని సూచించారు.

# విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి మధ్యాహ్న భోజనం

**– న్యూటౌన్ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే – జూనియర్ కళాశాల, హైస్కూల్, ఉర్దూ స్కూల్, ఒకేషనల్ కళాశాల్లో తనిఖీలు**

**– ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు ఒక వరం – మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేకంగా ధన్యావాదాలు.. ఎమ్మెల్యే దగ్గుపాటి**





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు ఒక వరంగా మారిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇవాళ అనంతపురం నగరంలోని న్యూ టౌన్ జూనియర్ కళాశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజన సమయానికి ఆయన కళాశాలకు వెళ్లారు. అదే ప్రాంగణంలో ఉన్న హై స్కూల్, ఉర్దూ స్కూల్, ఒకేషనల్ కళాశాలలో కూడా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న విద్య గురించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఇస్తున్నారా లేదా అన్నది అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు. అనంతరం వారితోనే కలిసి భోజనం కూడా చేశారు. మధ్యాహ్న భోజన పథకం పై విద్యార్థుల స్పందన అడిగి తెలుసుకున్నారు. గతంలో ఆకలితో ఉండేవారమని సాయంత్రం ఇంటికి వెళ్లాకనే తినేవారమని విద్యార్థులు అన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాత కళాశాలలోని ఎక్కువసేపు ఉండి చదువుకుంటున్నామని విద్యార్థులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం న్యూటన్ జూనియర్ కళాశాలకు సుమారు 20 మండలాల నుంచి విద్యార్థులు వస్తుంటారని, వీరు మధ్యాహ్నం భోజనం చేసే పరిస్థితి ఉండదన్నారు. అయితే తాజాగా మంత్రి నారా లోకేష్ మధ్యాహ్న భోజన ప్రవేశపెట్టడంతో ఇది విద్యార్థులకు ఒక వరంగా మారిందన్నారు. కడుపునిండా భోజనం చేసి సాయంత్రం వరకు చదువుకుంటున్నారన్నారు. ఇక్కడ ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు స్పెషల్ క్లాసులు నిర్వహిస్తుండటంపై పై అధ్యాపకులను అభినందించారు. త్వరలో పాలిటెక్నిక్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకొస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాంజనేయులు, టీడీపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తీయార్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుధిన్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాస్, తెలుగుయువత నాయకుడు నెట్టం బాలకృష్ణ, టీడీపి నగర ఉపాధ్యక్షుడు గోళ్ల సుధాకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు భక్తవత్సలం నాయుడు, వడ్డే వెంకటేష్, ఇస్మాయిల్, సిరిసాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# హనుమంత వాహనంపై శ్రీవారు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి గురువారం తిరుమాడ వీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. మధ్వ నవమి సందర్భంగా స్వామివారిని వివిధ రకాల పుష్పాలంకరణ భావించారు. ఆలయ తూర్పు రాజ గోపాలం వద్ద స్వామి వారికి మహా మంగళహారతినీ ఆలయ అర్చకులు ఇవ్వడం జరిగింది. మరో నెల రోజుల్లో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలుపుటకు ఈ ఉత్సవం ప్రాముఖ్యత అని.. ఆనవాయితీగా ఈ ఉత్సవం నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వెల్లడించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని పునీతులయ్యారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# జెసి పవన్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి శైలజానాథ్



శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా సీనియర్ నాయకులు మాజీ మంత్రి జెసి దివాకర్ రెడ్డి కుమారుడు జేసీ పవన్ రెడ్డిని శింగనమల మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ హైదారాబాద్ లోని జెసి దివాకర్ రెడ్డి స్వగృహంలో వారిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలియజేశారు.

# సబ్సిడీ రుణాల దరఖాస్తు గడువు పొడిగింపు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : సబ్సిడీ రుణాలను దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు గడువు పొడిగిస్తున్నట్లు బుక్కపట్నం మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు ఈనెల 12 వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించవచ్చని తెలియజేశారు మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



# వేసవిలో తాగునీటి సమస్యలు రానివ్వద్దు

## – నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్, : నగరంలో వేసవిలో త్రాగునీటి సమస్యలు రానివద్దని,ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు.నగర పాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్ లో గురువారం మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సమస్య లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. లికేజీలు లేకుండా పైప్ లైన్ లను పరిశీలించాలని సూచించారు. అదే విధంగా మోటార్లు కలిపోయినా ఇబ్బంది లేకుండా స్టాండ్ బై మోటార్ ను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. స్టోరేజ్ ట్యాంక్ లో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. నీటి వృధాను అరికట్టేందుకు ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. వేసవి ముగిసే వరకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని,నగరంలో ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. నగరం లో బోర్లు అన్నీ రిపేర్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎక్కడైనా లీకేజీ ఉంటే వెంటనేమర్మతులు చేయాలన్నారు. ఫిల్టర్ బెడ్లు రిపేర్లు చేయాలన్నారు. కౌన్సిల్ లో తీసుకున్న నిర్ణయాలు ట్రాక్టర్లు ఏర్పాటు, అదనపు వర్కర్స్ నియామకం వెంటనే పూర్తి చేయాలన్నారు.అదే విధంగా వారం రోజుల లోపు బడ్జెట్ సమావేశం నిర్వహించే దిశగా చర్యలు చేపట్టాలని,3 రోజుల లోపు అంచనాలు తయారు చేయాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,లాలూ,శేఖర్ బాబు,ఈఈ లు రాధాకృష్ణ, షాకిర్ హుస్సేన్,ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, డిఈ లు నరసింహులు, సత్యనారాయణ, అక్కొంటెంట్ దేవ శంకర్,మేనేజర్ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో భూ సమస్యలు పరిష్కరించండి

-గత ప్రభుత్వంలో అన్యాయానిక గురైన తుంపత్తి రైతులను ఆదుకోవాలి
-రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు పరిటాల శ్రీరామ్ వినతి
-వెంటనే కలెక్టర్ కు ఫోన్ చేసిన మంత్రి
-రైతులకు న్యాయం జరిగేలా నివేదిక సిద్ధం చేయాలని ఆదేశం





**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలోని భూ సమస్యలను పరిష్కరించాలని... రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంకి వెళ్లిన పరిటాల శ్రీరామ్ సత్య ప్రసాద్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. ఇందులో తుంపర్తి భూ సమస్యలను మంత్రికి వివరించారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలో గృహనిర్మాణాల కోసం సేకరించిన వ్యవసాయ పొలాలకు పరిహారం అందక గత ఆరేళ్లుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్రీరామ్ తెలిపారు. తుంపర్తిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన 90 మంది నిరుపేద కుటుంబాల నుంచి 2017 నవంబర్ 12న గృహ నిర్మాణాల కోసం 210 ఎకరాల భూమిని పోతులనాగేపల్లి రెవెన్యూ పరిధిలో సేకరించారన్నారు. ఒక ఎకరా పొలం 2 కోట్లు విలువ ఉన్న భూములకు, ఒక ఎకరాకు 5 లక్షల పరిహారం చెల్లిస్తామని చెప్పగా కొంతమంది రైతులు మాత్రం పరిహారం తీసుకోగా, మెజారిటీ శాతం రైతులు ఒప్పుకోకపోవడంతో ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా అడ్డుకున్న రైతులపై పోలీస్ కేసులు బనాయించిన విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా... రైతులకు న్యాయం చేయమని ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని వివరించారు. అప్పటి నుంచి గత ప్రభుత్వం హయాంలో కూడా రైతులు స్థానిక తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్, సెక్రటేరియట్ చుట్టూ తిరిగిన వారికి న్యాయం జరగలేదన్నారు. అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ఆ ప్రాంతానికి వచ్చిన సమయంలో ఆయన వాహనశ్రేణికి ఎదురుగా వెళ్లి రైతులు తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పే ప్రయత్నం చేశారు. కానీ అప్పుడు పోలీసులు వారిని రోడ్డుపైనుంచి అన్యాయంగా లాగేసారన్నారు. దీనిని మనసులో పెట్టుకున్న అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి రైతులు పెట్టుకున్న దరఖాస్తు మెమో నెంబర్ ను రద్దు చేయించారని... వివరించారు. అప్పట్లో బాధిత రైతులకు పూర్తిస్థాయిలో హామీ ఇచ్చామని... చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మీ సమస్యకు పరిష్కారం చూపిస్తామని భరోసా కల్పించమన్నారు. ఇది నమ్మి రైతులు అక్కడ బిజెపి అభ్యర్థి సత్య కుమార్ గెలుపు కోసం ఎంతో కష్టపడి పని చేశారన్నారు. ప్రస్తుతం ఆ రైతులు తమకు పూర్తిస్థాయి పరిహారం ఇస్తారని ఆశలు పెట్టుకున్నారని.. ఇప్పటికే ఈ విషయాన్ని మీ దృష్టికి తీసుకొచ్చామని పరిటాల శ్రీరామ్ అన్నారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి అనగాని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు ఫోన్ చేశారు. తుంపర్తి గ్రామ రైతులకు న్యాయం జరిగే విధంగా.. పరిహారం ఎంత ఇవ్వాలన్నదానిపై ఆరా తీశారు. దీనిపై మొత్తం నివేదిక సిద్ధం చేయాలన్నారు. తుంపర్తి బాధిత రైతులకు న్యాయం చేస్తామని శ్రీరామ్ కు మంత్రి అనగాని హామీ ఇచ్చారు.

# దళిత భూముల పై ఎందుకంత కక్ష సాధింపు




**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కడదరకుంట గ్రామస్తులైన దాదాపు 15 మంది దళిత కుటుంబాలకు జరిగిన అన్యాయం పై ఎవరిని ఆశ్రయించాలో అర్థం కాని పరిస్థితిలో న్యాయ పోరాటం కోసం గురువారం రోజున పోలీస్ అధికారులను ఆశ్రయించారు. కడదరకుంట గ్రామం సర్వేనెంబర్ 27లో విస్తీర్ణం 10.99 ఎకరాల భూమి 1959 చకారికొక్క మారెప్ప మా తాతగారు కేవలం 1400 రూపాయలకు గాను కడదరగుంట గ్రామంలో సర్వే నెంబరు 27లో 10.99 ఎకరాలు వ్యవసాయ పొలము మా గ్రామస్తులైన తుప్పటీశ్వరయ్య, టీచర్ వెంకటేశులుకు చూపుడాయకం కింద పెట్టుకున్నారు. జరగబోవు రోజులకు గాను 1400 రూపాయలు అసలు వడ్డీ తో చెల్లిస్తే ఎప్పుడైనా మీ భూమి వదులుతామని రిజిస్ట్రేషన్ లో పొందుపరచడం జరిగింది. అయితే అప్పట్లో మీ భూమి కి అసలు వడ్డీ తో కలిపి చెల్లిస్తామని చెప్పినా వినలేదు. అయిన ఆర్ఎస్ఆర్ మేరకు పట్టాదారుకాలంలో చకారికొక్క మారెప్ప పేరు మీదుగా నమోదు కాపాడినది. ఈసీ మరియు ఆర్ఓ ఆర్ లో కూడా మా ముత్తాత చెక్క చకారి కుక్క మారే పేరు మీదనే ఉన్నది. చకారికొక్క మారెప్పకు దాదాపు 15 మంది నిరుపేద భూమిలేని కుటుంబాల వారు ఉన్నారు. రెవిన్యూ రికార్డుల మేరకు పై భూమి వారసత్వంగా చకారికొక్క మారెప్ప వారసులకు చెందాలని కానీ విషయం ఏమిటంటే తుప్పటీశ్వరయ్య క్లాస్ 1 కాంట్రాక్టర్ ఆయన ఒక పెద్ద భూస్వామి దాదాపు 20 ఎకరాల వరకు సాగు భూములు ఉన్నాయి. వెంకటేశ్వర్లు ఒక ప్రభుత్వ ఉద్యోగి గా పనిచేస్తూ చకారికొక మారెప్పకు అసైన్డ్ అయిన భూమిని ప్రభుత్వ ఉద్యోగి వెంకటేశ్వర్లు ఎలా ఆన్లైన్ నందు ఎక్కించుకుంటారని, నీకు అదేమైనా అసైన్డా అయిందా అని వారు ప్రశ్నించారు. వెంకటేశ్వర్లు ప్రభుత్వ టీచర్ కావున పై భూమిని వారసత్వంగా చకారికొక్క మారెప్ప కుటుంబాలకే చెందాలని వారు అధికారులను వేడుకున్నారు.

# చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



**కూడేరు, మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా గుర్తు తెలియని వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మరణించినట్లు కూడేరు సిఐ రాజు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రాజు విలేకరులతో మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి యందు గాయాలతో గతంలో చికిత్స కొరకు ప్రభుత్వాసుపత్రిలో ట్రీట్మెంట్ డాక్టర్లు చేస్తుండగా, కింద కనపడిచిన వ్యక్తి ఆచూకీ కోసం వివిధ పత్రికలలో ఆయన ఆచూకీ కొరకు అతని బంధువుల గాని లేక తెలిసినవారు కానీ పోలీసులకు సమాచారం ఇవ్వవలెనని గతంలో తెలియచేశామని, ఇంతవరకు గుర్తు తెలియని వ్యక్తి ఆచూకీ తెలియజేయలేదని అన్నారు. ఆ వ్యక్తి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు గాయాలతో చికిత్స పొందుతు గురువారం మరణించాడని, ఇతని శవాన్ని ప్రస్తుతం అనంతపురం మార్చురీ నందు ఉంచడం జరిగినది. ఇతని గురించి ఎవరికైనా ఎటువంటి సమాచారమైన తెలిసిన యెడల ఈ ఫోన్ నెంబర్ కు 9440796814 తెలియపరచగలరని సిఐ రాజు పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

# అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకు ప్రత్యేక నిఘా

- ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి
-9 మంది మట్కా రాయుళ్లు అరెస్టు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రిలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్ లో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ .ప్రత్యేక నిఘా లో భాగంగా తాడిపత్రి పట్టణంలోని మట్కా నిర్వాహ కేంద్రంపై దాడి చేసినట్లు తెలిపారు. దాడిలో భాగంగా 9 మంది మట్కా రాయుళ్లు ను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 1,75,200 లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పేకాట,మట్కా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# సంత్ శ్రీ సేవాలాల్ జయంతిని జయప్రదం చేయండి

-బంజారా అతిరథ మహానుభావులు అధిక సంఖ్యలో హాజరవ్వండి
-అఖిలభారత బంజారా సేవా సంఘం ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షుడు పాలే జయరాం నాయక్ పిలుపు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 13, 14, 15వ తేదీలలో మూడు రోజులపాటు బంజారాల కాశీ సేవా గడ్ లో జరిగే బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను బంజారాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి బంజారాలో పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని అఖిలభారత బంజారా సేవా సంఘం ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షుడు, గోరంట్ల మండలం జడ్పిటిసి పాలే జయరాం నాయక్ పిలుపునిచ్చారు. పాలే జయరాం నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని బంజారా చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సేవా గడ్ కు బంజారా అతిరథ మహానుభావులు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని అఖిలభారత బంజారా సేవా సంఘం ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షుడు, గోరంట్ల మండల జడ్పిటిసి పాలే జయరాం నాయక్ పిలుపునిచ్చారు.

# టేనెక్టె ప్లేస్ ఉచిత ఇంజక్షన్‌తో బాధితులకు ఉపశమనం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గుండెపోటు బాధితులు వ్యాధి లక్షణాలు కనిపించిన గంతలోపు ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదిస్తే, అక్కడ వైద్యులు టేనెక్టె ప్లేస్ ఉచిత ఇంజక్షన్ ఇచ్చి తాత్కాలిక ఉపశమనం కల్పిస్తారని, బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి వైద్యాధికారి డాక్టర్ ప్రతిమ, డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండలం కొనకొండ్ల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ ప్రతిమ, డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో గుండెపోటు బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, గుండె దడ, ఉన్నఫలంగా స్పృహ కోల్పోవడం లాంటి గుండెపోటు లక్షణాలుగా గుర్తు చేశారు. ఎవరికైనా గుండెపోటు సూచనలు కనిపిస్తే వెంటనే 108 కి ఫోన్ చేసి అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలన్నారు. గుండెపోటుకు గురైన బాధితులకు ప్రాథమిక పరీక్ష నిర్వహించి మొదటి గంటలోనే 45 వేల రూపాయల విలువ చేసే టేనెక్టే ప్లేస్ ఇంజక్షన్ ఉచితంగా అందించి ప్రాణాలను కాపాడే వెసులుబాటు ఉందన్నారు. ఈ అవకాశాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టేనెక్టే ప్లేస్ ఇంజక్షన్ కొనకొండ్ల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని, ఇదివరకే బాధితులు ఉచిత ఇంజక్షన్లు సద్వినియోగం చేసుకున్నట్లు గుర్తు చేశారు. కొనకొండ్ల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో అత్యవసర సమయాల్లో వైద్య సేవలు అందించేందుకు వైద్యులు వైద్య సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, సత్వర వైద్యం అందించి బాధితుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణం లోని రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద గురువారం ఉదయం గుర్తు తెలియని లారీ ఢీ కొనడంతో రంగప్ప అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతిని బంధువులు తెలిపిన వివరాల మేరకు పట్టణం లో 14వ వార్డ్, మారెమ్మ గుడి సమీపంలో నివసిస్తున్న రంగప్పకు భార్య యశోదమ్మా, కూతురు రమ్య ఉన్నారు. కుటుంబ పెద్ద రంగప్ప మృతితో కుటుంబ సభ్యుల ఆవేదన వర్ణనాణితం.

## రైతులకు అధిక దిగుబడులు సాధించడంపై క్షేత్రస్థాయిలో శిక్షణ



నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలంలో రైతుల వేరుశనగ పంటలు సాగు దిగుబడులు, చీడ,పీడల నివారణ పై రైతులకు క్షేత్రస్థాయి సిబ్బంది కి శిక్షణను గురువారం ఫ్రంట్ లైన్ డెమోస్ట్రేషన్ ఆన్ గ్రౌండ్ నట్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అధిక దిగుబడిని సాధించడంలో తమ వంతు పాత్ర ఏ విధంగా పోషించాలని, పంట విత్తనం నుండి కోత వరకు ఏ విధంగా సాగు చేయాలి అన్న దాని మీద అవగాహన కల్పించారు. ముఖ్యం గా వేరుశనగ, కంది, వరి, మొక్కజొన్న, వివిధ రకాల పంటలపై వచ్చే చీడ, పీడల, ఎరువులు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. రైతు లకు శిక్షణ, క్షేత్రస్థాయి అవగాహన కల్పిస్తూ రైతుల నుండి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు కదిరి ఏడిఏ సత్య నారాయణ, ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ రమేష్ నాయక్, డాక్టర్ అనిత ,సెంటర్ కోఆర్డినేటర్ రామసుబ్బయ్య, మండల వ్యవసాయ అదింంకారి శంకర్ నాయక్, ఏ ఈ ఓ రంగాచారి, ఎంపీఈఓ రాధ బాయి, ఆర్ బి కే సిబ్బంది శిరీష ,లోకేష్ నాయక్, భాస్కర్ నాయక్ , అస్లాం భాష, షాన్ వాజ్, సంధ్య, విజయ్, మండల రైతులు ప్రసాద్ రెడ్డి అంజినప్ప, శ్యాం ప్రసాద్ రెడ్డి,జక్రియ, మధుసూదన్ రెడ్డి , తదితర గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థినులకు అవగాహన



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : యల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కూచి వారి పల్లి ఉన్నత పాఠశాలలో వైద్యాధికారి దీనాకుమారి, హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యం లో విద్యార్థినిలకు కిషోరీ వికాసం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు ఐదవ వ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న బాలికలకు కౌమార దశ లో కలుగు మార్పులు వాటి పైన అవగాహన , రుతు చక్రంలో ఎలాంటి రుగ్మతలు కలుగుతాయి వాటి పైన అవగాహన, పోషకారం, మంచి స్పర్శ , చెడు స్పర్శ గురించి , హ్యాండ్ వాషింగ్ పై అవగాహన కల్పించారు. ఈనెల 10న నిర్వహించనున్న నులిపురుగుల దినోత్సవం పై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో స్కూల్ హెడ్మాస్టర్ సురేష్ బాబు, ఉపాధ్యాయులు అరుణ , ఎం ఎల్ హెచ్ పి అనూష, ఏఎన్ఎం అలివేళమ్మ, ఆశాలు కుల్లాయమ్మ మారుతి పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలపై వ్యాసరచన పోటీలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఉన్నా ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు రోడ్డు రవాణా ప్రయాణంలో పాటించవలసిన నియమ నిబంధనలపై ఎస్సే రైటింగ్ ప్రోగ్రాం ప్రభుత్వ ఆదేశాల మేరకు నడపడం జరిగినది ఇందులో అధ్యాపకుల బృందము , ప్రధాన చార్యులు ఎం. రాజగోపాల్ కళాశాల యందు ఎస్సే రైటింగ్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సోమలాపురం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ కాంక్రీట్ లైనింగ్ నిర్మాణం విరమించుకోవాలి

### -ధర్నాలో సమన్వయకర్త ఈరలక్కప్ప



అగళి మేజర్ న్యూస్: రాయలసీమకు వరప్రదాయినిగా ఉన్న హంద్రీనీవా కాలువకు సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ వేయడం మానుకోవాలని ప్రభుత్వానికి సమన్వయకర్త ఈరలక్కప్ప విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా కాలువకు సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ చేయరాదని కాలువ సామర్థ్యాన్ని 15 వేల క్యూసెక్కుల కు పెంచాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ నిరసనకు ముఖ్య అతిథులుగా హాజరైన ఈరలక్క ప్ప మాట్లాడుతూ దేశంలోనే అతి తక్కువ వర్షపాతం కురిసే సత్యసాయి జిల్లా ఎడారీకరణగా ప్రారంభమై ఉన్న ప్రాంతమని ఈ ప్రాంత ప్రజలు తాగు సాగునీరు కు ప్రధాన వనరు హంద్రీనీవా ప్రాజెక్టు అని అన్నారు. ఈ కాలువ వెడల్పు చేయకుండా లైనింగ్ చేస్తే ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం గొల్లపల్లి రిజర్వాయర్ నుండి మడకశిర ప్రాంతానికి నీళ్లు రావాలంటే పెనుగొండ హిందూపురం తాలూకాలు చుట్టుకుని చాలా దూరం ప్రవహించి నీరు రావాల్సి ఉంది. దీనివలన నీరు మనకు రావడం లేదు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో హంద్రీనీవా మడకశిర బైపాస్ కెనాల్ మంజూరు చేసింది కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఈ విషయం పట్టించుకోవడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించడానికి కేంద్ర బడ్జెట్ లో ప్రస్తావించారు. దీనివల్ల ఆ ప్రాజెక్టు ఉద్దేశం నెరవేరదు అని తెలిపారు. మడకశిర బైపాస్ కెనాల్ ను 15వేల సామర్థ్యంతో నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని,అగళి, అమరాపురం ఉపకాల్వలను 500 క్యూసెక్కుల సామర్థ్యంతో నిర్మాణం చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు ట్రాన్స్ పా ర్మర్లు అందించాలని, పగటిపూట మాత్రమే 9 గంటలు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేయాలని, అగళి మండలానికి 132 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ సుబ్బారావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త ఈరలక్క ప్ప,కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ మహేంద్ర జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు, సర్పంచులు వెంకటస్వామి రామకృష్ణప్ప ఎంపీటీసీ బసవరాజు, వైస్ ఎంపీపీలు విమల సదానంద ఆరాధ్య గాయత్రి హేమంత్ రాజు, కో ఆప్షన్ నసీర్ సాబ్, యువ నాయకుడు ఈరన్న, ఆనంద్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, రంగయ్య గౌడ్ వక్కలిగా రాష్ట్ర అధ్యక్షుడు, నరసింహారెడ్డి రొల్ల కన్వీనర్, నరసింహమూర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మడకశిర జడ్పిటిసి, జయ కుమార్,లోకేష్ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ, కవితా సత్యనారాయణ ఎంపీపీ మడకశిర, కవిత విజయ రంగే గౌడ్ ఎంపీపీ రోళ్ల, రామిరెడ్డి మడకశిర కన్వీనర్, సత్యనారాయణ యాదవ్ గోవిందపురం తదితరులు పాల్గొన్నారు.

## సమాచారం ఇవ్వని అధికారులు

పరిగి మేజర్ న్యూస్: ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమాలు సంబంధిత వివరాలనూ మండల ప్రజలకు సకాలంలో తెలియచేయా ల్సిన బాధ్యత అధికారులకు ఉంటుంది కార్యక్రమాల వివరాలు పథకాల వివరాలు పత్రికల ద్వారా బహిరంగ ప్రకటనల ద్వారా తెలియజేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది అయితే పరిగి మండలంలో ఉన్నతాధికారులు ఏ సమాచారాన్ని కూడా ప్రజలకు అందించడం లేదని విమర్శలు వెల్లి వెతుకుతున్నాయి గ్రీన్ ట్రిబ్యునల్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ పెన్నా జయమంగళ నదులలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అరికట్టడంలో విఫలమయ్యారు పగలు రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తున్నప్పటికీ అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారు ఏరోజుకారోజు ఎటువంటి సమాచారం కూడా విలేకరులకు అందించడం లేదు అభివృద్ధికి సంబంధించి మండలంలోని అధికారులు ప్రెస్ నోట్ ఇవ్వడం మరిచిపోయారు. ఫోన్లో వాట్సప్ లో సమాచారం కొంత మాత్రమే వాళ్ళకి అనుకులంగా ఉన్న వారికి తెలియజేస్తున్నారు ఫోటోలు గాని మరికొంతమంది అధికారులు పూర్తిగానే వివరాలు చెప్పడం మానేశారు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులకు లేదా...?

## త్వరలో పరిగి మండలంలో వికలాంగుల పెన్షన్ వెరిఫికేషన్

పరిగి మేజర్ న్యూస్:కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగుల కేటగిరీలో భాగంగా 6000 రూపాయల పెన్షన్ ని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు అయితే చాలామంది గత ప్రభుత్వ హయాంలో ఫేక్ సర్టిఫికెట్ ద్వారా పెన్షన్ అందుకుంటున్నారని అధికారుల దృష్టికి వచ్చింది. ఈ క్రమంలోనే పరిగి మండల వ్యాప్తంగా ఉన్న వికలాంగుల పెన్షన్ వెరిఫికేషన్ ఈనెల 12న 13న మంచానికే పరిమితమై రూ.15వేల పెన్షన్ తీసుకుంటున్న వాళ్ల ఇళ్లకు వెళ్లి వైద్య బృందాలు పరీక్షలు చేసి సర్టిఫికేట్ పున పరిశీలన చేస్తారని తెలిపారు పరిగి మండలం వ్యాప్తంగా 45 మంది ఉన్నారు. పెంచాన్దారులు ఇంటి వద్దనే ఉండి వైద్యుల బృందానికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శిలు వెల్ఫేర్ విద్యా అసిస్టెంట్లు పింఛన్దారులకు గురువారం నోటీసులు అందజేశారు 12న హొన్నంపల్లి పీ నరసాపురం పైడేటి ఎర్రగుంట బిచ్చగానిపల్లి . 13న కోడిగేనహళ్లి మోద శ్రీరంగరాజుపల్లి పరిగి . వెరిఫికేషన్ రోజుపెన్షన్ దారులు హాజరుకాకపోయినా బృందం ఇంటికి వెళ్లినప్పుడు అందుబాటులో లేకపోయినా వాళ్ల పెన్షన్ హెూల్డ్ లో పెట్టేస్తారు. ఇలా పరీక్షలకు హాజరు కాకపోతే వారి పెన్షన్ తీసేసే అవకాశాలు కూడా ఉంటాయని ఎంపీడీవో శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# పిఎస్‌యు జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### -పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర

హిందూపురం మేజర్ న్యూస్:- పట్టణంలో ఫిబ్రవరి 21,22 వ తేదీలలో జరుగు ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా రెండవ మహాసభలు జయప్రదం చేయాలని హిందూపురం పట్టణంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.అనంతరం పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ,పి జీ ఇంజనీరింగ్ తదితర వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు సంబందించి పెండింగ్లో వున్న 3580 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలని కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల దోపిడీల ను అరికట్టాలని ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. అలాగే సూపర్ సిక్స్ లో భాగమైన తల్లికి వందనం వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్చేశారు.ఈ మహాసభలలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించి భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిధులుగా పిఎస్ యు జాతీయ కార్యదర్శి మహమ్మద్ షఫి ఉల్లా హాజరు అవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎస్యు నాయకులు వంశీ, సురేష్, గిరీష్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.





## హార్టికల్చర్ హబ్‌లో ఎస్సీ ఎస్టీ రైతులను భాగస్వామ్యం చేయాలి..

అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా హార్టికల్చర్ హబ్‌లో ఎస్సీ ,ఎస్టీ రైతులను భాగ్యస్వామ్యం చేయాలని దళిత సంఘాల నాయకులు జిల్లా ఉద్యాన శాఖ అధికారి నరసింహారావుకు గురువారం వినతిపత్రం అందజేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో జరిగిన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ నిర్వహించడం సంతోషకదాయకమని, అయితే జిల్లాలో ఎస్సీ, ఎస్టీ రైతులను అధిక సంఖ్యలో హార్టికల్చర్ హబ్ లో కి భాగ్యస్వామ్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 5 ఎకరాల లోపల చిన్న సన్నగా కారు రైతులను గుర్తించి వారిని ప్రోత్సహించాలని ప్రభుత్వము అమలుపరిచే సంక్షేమ కార్యక్రమాలు రాయితీలు క్షేత్రస్థాయిలో చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ ,ఎస్టీ రైతులు పండించిన రైతులకు పండించిన రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తూ డ్రైవింగ్ చేయడానికి మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ట్రేడింగ్ రూములను కేటాయించాలని హార్టికల్చర్ అధికారులను కోరారు.సబ్ ప్లాన్ నిధులను ఈ ఆర్థిక సంవత్సరానికి అర్హులైన రైతులందరికీ గుర్తించే వెంటనే రాయితీలను మంజూరు చేయాలని హార్టికల్చర్ డీడిని కోరారు. డిడి స్పందిస్తూఎస్సీ ఎస్టీ రైతులను గుర్తించి వాళ్లకు ప్రభుత్వ రాయితీలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని మండలాలు వారిగా అవగాహన సదస్సులు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తామని తెలిపారు. హార్టికల్చర్ హబ్ నిర్వహించిన నిర్వహించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులకు అధికారులకు అనధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, సాకే చిరంజీవి ,పోలావీరా, తిరుమలయ్య ,ఎంఎస్ఎఫ్ నగేష్ జై భీమ్ సేన అధ్యక్షులు ఆకలేడు ,ఓబులేసు ,ఎస్సీ ఎస్టీ ఫోరం నాయకులు వీర రామాంజనేయులు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

కొత్తచెరువు/ పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గం లో ప్రజలు ఏ కష్టాల్లో ఉన్న వారి ఇంటికి వెల్లి ఓదార్చ వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కొత్తచెరువు మండల పరిధిలోని బైరాపురం గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన దస్తగిరి కుటుంబాన్ని ఎమ్మెల్యే, పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ ఈ కుటుంబానికి ఎవరు దిక్కులేరయ్య... మీరే దారి చూపండయ్యా అని వేడుకొన్నారు. మృతుడు దస్తగిరి కుటుంబ సభ్యులు ఆదినారాయణ మ్మ కుమారులు సతీష్ ,హర్ష లను దగ్గరకు తీసుకొని రోదించారు. దస్తగిరి కొద్దిరోజులుగా అనా ఆరోగ్యంతో బాధపడుతూ బుధవారం గుండెపోటుతో మృతి చెందడంతో ఈ సమాచారాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి తోపాటు ఎమ్మెల్యే పల్లె బైరాపురం గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను వారు ఓదార్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇస్తూ కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుందని అలాగే తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారికి హామీ ఇచ్చారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు.

### క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన శంకర్ కుటుంబాన్ని పరామర్శ

అదే గ్రామంలో క్యాన్సర్ వ్యాధితో గత కొన్ని రోజులు క్రితం మృతి చెందిన శంకర్ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించారు. మృతుడు శంకర్ సతీమణి రాధ కు ధైర్యం చెప్పి ఓదార్చారు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆమెకు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీపరంగా ఆ కుటుంబానికి భవిష్యత్తులో సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బైరాపురం సర్పంచ్ రవి ,టీడీపీ పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు సింగల్ విండో ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ ,శంకర తదితరులు పాల్గొన్నారు.



## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మబంధువుకు అంతిమ సంస్కారం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అందరు ఉన్న అనాథగా మిగిలిన వ్యక్తి కి వారి కుటుంబ సభ్యులను ఒప్పించి సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి సమక్షంలో అంతిమ సంస్కారాలు నిర్వహించి మాన వత్వం చాటుకుంది సాయి ట్రస్ట్ వివరాల్లోకి వెళ్ళితే తాడిపత్రిలో లేబర్ డిపార్టుమెంటు లో కాంట్రాక్టు ఉద్యోగి గా పని చేస్తున్న సుబ్బయ్య (45 సం.)అనే ఆవివాహితునికి తల నొప్పి విపరీతం కావడంతో అతనిని వారి ఆఫీస్ సిబ్బంది ఫిబ్రవరి 1వ తేది అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి లో చేర్పించి సాయి ట్రస్ట్ కు తెలిపారు. తలలోని నరాలు చిట్లి పోవడం తో 3వ తేది సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రి లో కన్ను మూసారు. వెంటనే సమాచారం తెలుసుకొని మృత దేహాన్ని మార్చురీ లో బద్రపరిచారు. ఇతని సమీప బందువులు డోన్ లో వున్నారని తెలుసుకొని డోన్ స్ఫూర్తి సేవ సంస్థ అద్యక్షుడు అల మధు మరియు వారి సభ్యుల సహకారం తో వారి అడ్రస్ కు కనుకొని మృతి ని అన్న మరియు తమ్ముడి పిల్లలకు సమాచారం అందించి మృతదేహాన్ని డోన్ కు పంపించే ఏర్పటు చేస్తామని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలుపగా వారు ఎవ్వరు కూడా డోన్ కు మృతదేహాన్ని తీసుకువెళ్ళడానికి నిరాకరించారు. చివరకు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురం లోని అంతిమ సంస్కారాలు నిర్వహిస్తామని వారిని





రమ్మని తెలుపగా అనంతపురం కు వారి అన్న కుమారులు సాయి నాథ్, సాయి కుమార్, తదితరులు వచ్చారు. ఈ రోజు మృత దేహాన్ని వారి కుటుంబ సభ్యులకు ఫోరన్సిక్ హెచ్.ఓడి డా శంకర్ నాయక్, మరియు 2 టౌన్ పోలీస్ స్టేషన్ పోలిసుల సమక్షం లో తీసుకొని ప్రత్యేక వాహనన్ని ఏర్పాటు చేసి గుత్తి రోడ్డు లోని హరిశ్చంద్ర ఘాట్ లో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రఘువీర్ టవర్స్ లోని అనంత సర్జికల్స్ యజమాని చంద్రకాంత్ నాయుడు ఆర్థిక సాయం అందించారని సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయసాయి కుమార్ తెలిపారు.

## కసిరెడ్డి సోదరి ఆరోపణలు అవాస్తవం..

- సర్వేనెంబర్ 93-1, 93-2 లో భూమిని కబ్జా చేసి.. పేదలపై దౌర్జన్యం..
- పేదలకు జై భీమ్‌రావ్ భారత్ పార్టీ అండగా నిలుస్తుంది - అధ్యక్షులు జాడ శ్రావణ్ కుమార్‌పై ఆరోపణలు చేస్తే మూల్యం తప్పదు..
- జై భీమ్ రావు పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు, ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జొల్లు ఓబుల రాజు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హెచ్.ఎల్.సి కెనాల్ సమీపం లోని లెక్చరర్స్ కాలనీ సర్వేనెంబర్ 93-1, 93-2 లోని ప్రభుత్వ వంక పోరంబోకు భూమిని కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆక్రమించు కుని కాంపౌండ్ వాల్ నిర్మించారు. ఈ భూమిలో అర్హులైన పేదలకు పట్టాలు ఇవ్వాలని జై భీమ్ రావ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు, ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జొల్లు ఓబుల రాజు డిమాండ్ చేశారు. గురువారం మధ్యాహ్నం కసిరెడ్డి శ్రీనివాసులు తన రాజకీయ పలుకుబడితో అధికారులను పోలీసులను పంపించి దౌర్జన్యానికి పాల్పడ్డారని మండిప డ్డారు. అదేవిధంగా తన సోదరితో ప్రెస్ మీట్ నిర్వహించి చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమ ని మండిపడ్డారు. ఎంతోమంది పేదలు నిలవ నీడ లేక తల్లడిల్లుతుంటే ఒక వ్యక్తి తన స్వార్ధ ప్రయోజనాల కోసం ఎకరాలకు ఎకరాలు కబ్జా చేసి కాంపౌండ్ వాల్ నిర్మించినా స్పందించని రెవెన్యూ అధికారులు పేదలు



ఇళ్ల పట్టాలు కావాలని కోరితే మాత్రం నీతులు వల్ల వేస్తున్నారన్నారు. ఈ భూమి తమ పూర్వీకుల నుంచి తమకు చెందినదని చెబుతున్న కసిరెడ్డి ని పత్రాలు తీసుకురమ్మని అడిగితే నీళ్లు నమ్ముతున్నారని.. హైకోర్టులో కేసు నడుస్తున్న ఏ విధంగా దౌర్జన్యం చేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూమి ముమ్మాటికి పేదలకే చెందుతుందని, ఈ భూమిలో అర్హులైన పేదలందరికీ పట్టాలు ఇచ్చేవరకు తమ భూ పోరాటం ఆగదని జై భీమ్ రావ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు, ఎస్సీ ఎస్టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జొల్లు ఓబుల రాజు స్పష్టం చేశారు. దౌర్జన్యాలకు పాల్పడితే ప్రాణ త్యాగాల కైనా సిద్ధమని హెచ్చరించారు. కసిరెడ్డి స్థాయికి మించి తమ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ పై ఆరోపణలు చేస్తున్నారని, శృతి పెంచితే మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. కార్యక్రమంలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం నగర అధ్యక్షురాలు రమాదేవి, గౌసియా, మారెక్క, వెంకటమ్మ, రమణమ్మ, వన్నూరమ్మ, రాధిక, ఈశ్వరయ్య, వెంకటేష్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పాత కొత్త చెరువు గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలి..

### - డీఈవో ప్రసాద్ బాబుకి ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : గుంతకల్లు మండలం పాత కొత్తచెరువు గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో గత మూడు రోజులుగా తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొందని దాని పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఈవో ప్రసాద్ బాబు కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతుర్ పరమేష్ మాట్లాడుతూ.. పాత కొత్త చెరువు పాఠశాలలో దాదాపు 450 మంది విద్యార్థులు ఉన్నారని గత మూడు రోజులుగా తాగునీటి సమస్య తీవ్రమైందని దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ఈ తాగునీటి సమస్యను పరిష్కరించడంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు. దాదాపు 250 మంది విద్యార్థులు పాత కొత్త చెరువు గ్రామం నుంచి, 200 మంది విద్యార్థులు చుట్టుపక్కల గ్రామాలైన దంచర్ల, గొల్లలదొడ్డి గ్రామాల నుంచి వస్తున్నారన్నారు. అయితే తాగునీటి సమస్యతో వీరు ఇంటి నుంచి తెచ్చుకున్న ఒక లీటర్ బాటిల్ తోనే రోజంతా గడుపుతున్న దుర్భర పరిస్థితి నెలకొన్నదన్నారు. ఈ మండు వేసవిలో దాహార్తిని తట్టుకోలేక విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకున్న నీళ్లు అయిపోయి పాఠశాల వద్ద ఉన్న కిరాణా షాపుల్లో వాటర్ ప్యాకెట్లను కొని తాగుతున్న పరిస్థితి ఉందన్నారు. ఈ దుర్భర పరిస్థితి దాదాపు మూడు రోజుల నుంచి ఉన్న తాగునీటి సమస్యల పరిష్కరించడంలో, ప్రత్యామ్నాయ మార్గాలు చూపించడంలో పాఠశాల ప్రధానోపాధ్యా




యులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ప్రత్యామ్న్యాయ మార్గ చూపడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ప్రధానోపాధ్యాయులు ని సస్పెండ్ చేయాలని డిఇఓ ని కోరారు. డీఈఓ తక్షణమే స్పందించి పాఠశాలలో మంచినీటిని ఏర్పాటు చేయించాలని, అలాగే నిర్లక్ష్యం ప్రదర్శించినటువంటి ప్రధానోపాధ్యాయులను సస్పెండ్ చేయాలని లేకపోతే విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడదామని అన్నారు. అలాగే పాఠశాలలో మౌలిక సదుపా యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా అధ్యక్షుడు సిద్దు, నగర అధ్యక్షుడు భీమేష్ నగర ఉపాధ్యక్షుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ...

### – కర్ణాటకకు చెందిన యువకుడు మృతి

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణ శివారులోని బీటీపీ లేఅవుట్ సమీపంలో గుమ్మగట్ట ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో కర్ణాటకలోని మొలకాల్మూరు కు చెందిన నాయకుల హనుమంతు(30) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ఆకుల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించే హనుమంతు గుమ్మగట్ట మండలం 75 వీరాపురం గ్రామం నుండి రాయదుర్గానికి వస్తుండగా, అనంతపురం కు చెందిన వన్నూరు స్వామి తన భార్య సాకమ్మ తో కలిసి జె. వెంకటాంపల్లికి రాయదుర్గం వైపు నుండి వెళుతున్న ఓ ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో హనుమంతు అక్కడికక్కడే మరణించినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన భార్యాభర్త లను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడు హనుమంతు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గుమ్మగట్ట ఎస్సై ఈశ్వరయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని పలు పాఠశాలలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రహదారి భద్రత నియమాల గురించి ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని పోలీస్ అధికారులు తెలియజేశారు . రోడ్డు మీద ప్రయాణించే



సమయంలో ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు పై ఏర్పాటు చేసిన వేగ పరిమితి, ప్రవేశము నిషిద్ధము, పార్కింగ్ నిషేదము, వాహన పార్కింగ్ ప్రదేశము మరియు ఇతర సమాచార సూచిక బోర్డు లను అనుసరించి సురక్షితముగా వాహనములు నడపాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు విధిగా హెల్మెట్ వాడకం ,సీటు బెల్ట్ ధరించాలని పాఠశాలల్లో కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు రోడ్డు భద్రత మహోత్సవాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

కదిరి రూరల్, మేజర్ న్యూస్: కదిరి రూరల్ మండలంలోని ముత్యాల చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఎంపీడీవో పోలప్ప పరిశీలించారు. పనుల వద్ద కూలీల మాస్టర్ ను తనిఖీ చేయడం జరిగింది. ప్రతి కూలి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పనులు చేస్తే అధిక మొత్తంలో కూలి ఖాతాలలో జమ అవుతుందని తెలిపారు. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమవుతుందని కూలీలు ఉదయమే పనులకు వచ్చి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



## చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలి

### – డిఎల్‌పిఓ విజయకుమార్ రెడ్డి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలను ఈనెల 15 లోపు వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శులకు డి ఎల్ పి ఓ విజయ్ కుమార్ రెడ్డి, ,ఎంపిడిఓ దివాకర్, ఈఓఆర్ డి వెంకటనాయుడు సూచించారు. గురువారం వారు రూరల్ మండలం కురుగుంట గ్రామం పంచాయితీలోని చెత్త సంపద తయారీ కేంద్రాన్ని కక్కలపల్లి క్లస్టర్ పంచాయితీ కార్యదర్శియు.హిదయతుల్లాతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 16 స్వచ్ఛ భారత్ చెత్త సంపద కేంద్రాలు ఉన్న వాటిని సక్రమంగా వినియోగించుకోలేదని ఈ కేంద్రాలను అన్నింటినీ 15లోపు వినియోగంలోకి తీసుకవచ్చి గ్రామాల్లోని చెత్తను సేకరించి కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో ఎప్పటికి అప్పుడు చెత్తను శుభ్రం చేయించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యంను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త ఆదినారాయణ,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కార్యకర్తలను మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

### – సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రపతికి అంగన్‌వాడీలు కొరియర్ ద్వారా వ్యక్తిగత అర్జీలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు ఆధ్వర్యంలో వ్యక్తిగత ఆర్జీలను కొరియర్ ద్వారా గురువారం స్థానిక గణేష్ నాయక్ భవన్‌లో రాష్ట్రపతికి అంగన్వాడీలు వ్యక్తిగత అర్జీలు ద్వారా తమ సమస్యలు పరిష్కారం చేయాలని సమర్పించారు. వాటిని రాష్ట్రపతి కి, కొరియర్ ద్వారా , హెల్ప్ లైన్ 13వ తేదీ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా సమర్పిస్తున్నారు వాటిని నేడు విడుదల చేశారు ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జిల్లా అధ్యక్షా కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, శకుంతల, రమాదేవి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 42 రోజుల పోరాట ఫలితంగా అంగన్వాడీలకు మట్టి ఖర్చుల నిమిత్తము 15000 రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వానికి ధన్యవాదాలు అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ సమస్యలో అన్ని పరిస్కరిస్తాము చెప్పిన ప్రభుత్వం అంగన్వాడీ వేతనాలు పెంచాలని, మినీ వర్కర్ల ను మెయిన్ వర్కర్లు గా చేస్తూ ఇవ్వాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఫిబ్రవరి 17 నుంచి దశలవారీగా పోరాటాలు చేస్తున్న ట్లు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టు స్థాయిలో అంగన్వాడీ కార్య కర్తలు 17వ తేది వర్కర్లు 18 వ తేది ఆయాలు 19వ తేదీ ఆర్డిఓ ఆఫీస్ స్థాయిలో మినీ వర్కర్లు పాల్గొని ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. క్రమబద్ధీకరణ, గ్రాట్యుటీ అమలు కొర కు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ జిల్లా వ్యాప్తంగా వినతి పత్రాలు పోస్టు చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి కాత్యాయని, అర్బన్ ప్రాజెక్టు అద్యక్ష కార్యదర్శులు నక్షత్ర , రేవతి,షాహినా లు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయ చైర్మన్ రమానంద్ స్వామికి కృతజ్ఞతలు – సిపిఐ




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో చౌడేశ్వరి కాలనీ సాయిరాం ఫంక్షన్ హాల్ నందు సిపిఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి భోజనం ఏర్పాటు చేసిన రమామనీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు లేపాక్షి టెంపుల్ చైర్మన్ రమానంద స్వామికి సిపిఐ హిందూపురం సమితి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే స్వామివారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి మంచి ఉన్నత స్థానాలకు అధిరోహించాలని కోరారు.

## లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమానికి మద్దతు తెలిపిన ఆకుల బాబు



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల కేంద్రం లోని టిడిపి కార్యాలయం లో నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు ఎమ్మార్పీయస్ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరుగు మాదిగల లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమానికి 10 డప్పులను నార్పల మండల ఎమ్మార్పీఎస్ సోదరులకు తమవంతుగా ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమ సోదరులతో కలిసి ఆయన డప్పు కొట్టడం జరిగింది.ఈకార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీయస్ నాయకులు పాల్గొన్నారు.

## చింత పండు వ్యాపారాలు ప్రారంభం

### – తొలివారం 32.93 క్వింటాళ్ళు రాక

రాయదుర్గం, మేజర్ న్యూస్‌బీ రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ లో బుధవారం నుండి చింత పండు వ్యాపారాలు ప్రారంభం అయ్యాయి. తొలివారం 32.93 క్వింటాళ్ల చింతపండు ను రైతులు మార్కెట్ కు తెచ్చినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ శ్రీనివాసులు తెలిపారు. ఇందులో ప్లవర్ రకం కనిష్ఠ ధర రూ.7,600 నుండి గరిష్ట ధర రూ.12 వేల వరకు, కరిపులి రకం రూ.18,300 నుండి రూ.20 వేల వరకు టెండర్లు అయినట్లు ఆయన తెలిపారు. మార్కెట్ కు చింతపండు తీసుకువచ్చే రైతుల కోసం తాగునీటి సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు.

## కొండకమర్లలో మెడికల్ క్యాంపు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : శ్రీ భగవాన్ పుట్టపర్తి సత్య సాయి బాబా సెంట్రల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మండలం లోని కొండకమర్ల మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లమాడ సిఐ నరేంద్ర రెడ్డి, సత్యసాయి భక్తుడు సత్తి స్వామి, ఆంజనేయులు, శ్రీనివాసులు హాజరయ్యారు. మొదటగా సత్య సాయిబాబా చిత్రప టానికి మాలలు వేసి వేసి కొబ్బరికాయ కొట్టి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో పాల్గొన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆపై 600 మందికి భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, మున్నా, రామచంద్ర, ఆర్ఎంపీ డాక్టర్ జాకీర్, బాలకృష్ణారెడ్డి, ఎం ఆంజనేయులు, పి. కేశవ, వెంకటేష్, ఈశ్వరమ్మ, జయమ్మ, పాల్గొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.





## పాత నేరస్థులకు పట్టణ సీఐ కౌన్సిలింగ్

కదిరి, మేజర్ న్యూస్: కదిరి పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద గురువారం గతంలో మట్కా, గంజాయి పేకాట కేసులలో ముద్దాయిలుగా ఉన్న పాత నేరస్తులను స్టేషన్కు పిలిపించి పట్టణ సీఐ నారాయణరెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు. పట్టణంలోని మగ్గాల క్వాటర్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్ ఆర్ అండ్ బి బంగ్లా జూనియర్ కళాశాల గ్రౌండ్ డిగ్రీ కళాశా ల మైదానం నానా దర్గా వెనుకవైపున మరికొన్ని ప్రదేశాల్లో రాత్రిపూట కొంతమంది ఆకతాయిలు మద్యం సేవించి అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడుతున్నారని తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. ప్రత్యేక మొబైల్ టీం ఏర్పాటు చేయడం, నిఘా ఉంచడంతో పాటు పర్యవేక్షించడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. పట్టణంలో రాత్రి 10 గంటల దాటిన తర్వాత ఎటువంటి కారణం లేకుండా తిరుగుతున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ తెలిపారు. నేరాలకు పాల్పడే వారిపై పోలీసులు తోపాటు రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. తిరుగుతున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ తెలిపారు. నేరాలకు పాల్పడే వారిపై పోలీసులు తోపాటు రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు - జిల్లా ఎస్పీ విరత్న



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలోని పలు పాఠశాలలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం రహదారి భద్రత నియమాల గురించి ప్రతి ఒక్క ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని పోలీస్ అధికారులు తెలియజేశారు. రోడ్డు మీద ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు పై ఏర్పాటు చేసిన వేగ పరిమితి, ప్రవేశము నిషిద్దము, పార్కింగ్ నిషేదము, వాహన పార్కింగ్ ప్రదేశము ఇతర సమాచార సూచిక బోర్డు లను అనుసరించి సురక్షితముగా వాహనములు నడపాలని సూచించారు. పాఠశాల విద్యార్దులకు విధిగా హెల్మెట్ వాడకం ,సీటు బెల్ట్ ధరించాలని పాఠశాలల్లో కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు రోడ్డు భద్రత మహోత్సవాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాడిపత్రి టాలెంట్ స్కేటింగ్ అకాడమీ చిన్నారులు

### అంతర్జాతీయ స్థాయికి ఎంపిక

తాడిపత్రి మేజర్ న్యూస్: మధురైలో మూడు రోజులుగా జరిగిన జాతీయస్థాయి, స్పీడ్ స్కేటింగ్ ఫెరిడేషన్ ఆఫ్ ఇండియా పోటిల్లో తాడపత్రి కి చెందిన టాలెంట్ స్కేటింగ్ అకాడమీ చిన్నారులు , 8 మంది పలు విభాగాలలో ,స్కేటింగ్ చిన్నారులు పథకాలు సాధించినట్లు కోచ్ మధు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపికైన వారిలోభార్గవ్ -అండర్-14, భాను అఖిల్ -అండర్-14, దీపక్- అండర్-8, రాధాకృష్ణ -అండర్-10, షేక్ అస్రున్-అండర్-12,షేక్ హుస్సేన్ వలి-అండర్-12, నాగ ఆదిత్య-అండర్ 12 వీరిని ప్రభాకర్ రెడ్డి అభినందిస్తూ ఇలాగే చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు నా యొక్క కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించినట్లు కోచ్ మధు తెలిపారు.




## పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాల హామీలు నెరవేర్చాలి - సిపిఐ డిమాండ్

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలాల హామీలను నెరవేర్చాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. హిందూపురం పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ నందు సిపిఐ జిల్లా విస్తృత స్థాయి సమావేశం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు నివేశ స్థలాన్ని వెంటనే కేటాయించి ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల నివేశ స్థలాలపై సిపిఐ ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమ కార్యాచరణకు ఈ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, అంజి, మహదేవ్, పవిత్ర, శ్రీరాములు, జిల్లా సమితి సభ్యులు పవన్, లియాకత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష మరియు కార్యదర్శులు బాలస్వామి, కదిరప్ప, దళిత



హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంజనబాబు, రామకృష్ణా, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోలా లక్ష్మి నారాయణ, వెంకట స్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి డి బాబు, ఉపాధ్యక్షులు మారుతి రెడ్డి, చౌలూరు రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు నాయక్, జిల్లా నాయకురాలు సంపూర్ణమ్మ, మహిళా సమైక్య జిల్లా నాయకురాలు జయమ్మ, సబిర, అనూష, యాస్మిన్ హిందూపురం పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహామూర్తి, ఏఐటియుసి ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షుడు సమివుల్లా, కార్యదర్శి నౌషాద్, జియా,జిలాన్ లేపాక్షి మండల కార్యదర్శి శివప్ప, ఏఐటీయూసీ నాయకులు సురేష్, ముత్యాలప్ప పాల్గొన్నారు.

## సేవాలాల్ ఉత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలి - కలెక్టర్

### - సేవాఘడ్‌లో ఆయా శాఖల అధికారులతో సమీక్ష






**గుత్తి, మేజర్ న్యూస్ :** బంజారాలా అరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలని అయా శాఖల ఆధికారులను జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ అదేశించారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామ సమీపంలోని సేవాఘడ్ నందు గురువారం ఆయా శాఖల ఆధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సేవాఘడ్‌కు విచ్చేసిన కలెక్టర్ కు ఆధికారులు ట్రస్టం సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాతా జగదాంబ మాత, సెవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 13, 14, 15వ తేదిలలో సేవాఘడ్‌లో నిర్వహించే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లు ను ఆధికారులతో ఆడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ సేవాలాల్ ఉత్సావాలకు ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు. ఈ ఉత్సవాలకు ఆంధ్రతో పాటు కర్ణాటక మహరాష్ట్ర తెలంగాణ నుంచి బారీ సంఖ్యలో భక్తులు విచ్చేస్తున్న దృష్ట్యా వారి ఏటువంటి ఇబ్బందులు లేకుండా మౌళిక సదుపాయాలు చేయాలన్నారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, రవాణా, వైద్యం తదితర వాటి విషంలో ఆధికారులు జాగ్రత్త ఏర్పాట్లు చేయాలని చూసించారు. అంతేకాకుండా ఉత్సవాల సమయంలో భక్తులకు సమస్యలు కలగకుండా వాహనాల పార్కింగ్ దర్శనంకు బారిగేట్లు ఏర్పాటు చేసి దర్శనం సులభంగా జరిగిలా చర్యలు తీసుకోవాలని అయన పేర్కొన్నారు. ఉత్సవాలకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కమిటీలో ఉన్నవారు ఉత్సవాలు ఏర్పాట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సెవాలాల్ ట్రస్టు సభ్యులు కేశవనాయక్, అశ్వర్థ నాయక్, డిటిడబ్యూ గుంతకల్లు ఆర్‌డిఓ శ్రీనివాసులు, డియస్పి



శ్రీనివాసులు, గుత్తి, గుంతకల్లు తహసీల్దార్లు డి ఓబులేసు, రమాదేవి, మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మీయా, యంపిడిఓ ప్రబాకార్, గుత్తి సిఐ వేంకటేశ్వర్లు, ఎక్సైస్ సిఐ మేహన్ రెడ్డి, పంచాయతీ రాజ్ డిఇ మురళిధర్, విద్యుత్ శాఖ ఆధికారులు, వైద్యాధికారులతో పాటు అన్ని శాఖల ఆధికారులు పాల్గొన్నారు.

## కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులను ఘనంగా సత్కరించిన మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్ కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నియమితులైన సందర్భంగా కెవి చలపతిని కలిసి పూల బొకే అందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురబ సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణ గౌడ్, కురుబ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాలలో ఫీజుల దందాపై చర్యలు తీసుకోవాలి - పీడీఎస్‌యూ

### ఆర్ఐఓ ఉత్తర్వులు పట్టించుకోని జూనియర్ కళాశాలల యాజమాన్యాలు : యదేచ్ఛగా ప్రాక్టికల్ వసూలు దందా




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాలలో ఫీజుల దందానీ అరికట్టాలని పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభమవుతున్న సందర్భంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలు దోచుకుంటున్న విద్యాసంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమ వసూలకు కాదేది అనర్హం అన్నచందంగా వ్యవహరిస్తూ ఉన్నాయి. ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్ కళాశాలల యాజమాన్యాలు బోర్డు పరీక్షలకు ముందు నిర్వహించే ప్రాక్టికల్స్ క్యాష్ చేసుకొనేందుకు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తూ ఉన్నాయి అన్నారు. ఒకవైపు మొత్తం ఫీజు చెల్లించాలని మరో వైపు ప్రాక్టికల్స్ లో పాస్ కావాలన్నా ,అధిక మార్కులు వేయాలన్న, పరీక్షల సిబ్బందికి డబ్బులు ఇవ్వాలని అక్రమ వసూలకు పాల్పడడం ఆయా విద్యా సంస్థల యాజమాన్యాల దిగజారుతున్నాయి. అనేది నిదర్శనం ప్రాక్టికల్స్ పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుండి వేయి రూపాయల నుండి మూడు వేల రూపాయల వరకు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై భారం మోపుతూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దీని వలన విద్యార్థులు సరిగా పరీక్షలు రాయిక పెయిల్ అయ్యే పరిస్థితి ఉంటుందని ఇలాంటి పరిస్థితిని వెంటనే సరిదిద్ది విద్యార్థులకు న్యాయం చేయాలని అంతే కాకుండా కరువు జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యాసంస్థల యాజమాన్యం ప్రాక్టికల్ అక్రమ దందాకు పాల్పడం విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకోవడం ప్రారంభించారు. ఇప్పటికే అక్రమ వసుళ్లపై తీవ్ర ఆరోపణల వ్యక్తం అవుతున్న ఆర్ఐవో చోద్యం చూస్తూ ఉండటం సిగ్గుచేటు అక్రమ వసూళ్లు పాల్పడుతున్న కళాశాల యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో ఆందోళనల తీవ్రతం చేస్తామని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమం ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, కణేకల్ మండలం అధ్యక్షులు మహీంద్రా, కార్యదర్శి బాబా ఫకృద్దీన్, పీడీఎస్ యూ నాయకులు ఆనంద్ రాజు, సురేష్, శర్మస్, సుశాంత్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన లక్ష్మన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### సిఐటియు జిల్లా సభ్యులు కోరి నాగరాజు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** సత్యసాయి వాటర్ సప్లై సంస్థలో సూపర్వైజర్ గా పనిచేస్తున్న లక్ష్మన్న బుధ వారం రోడ్డు ప్రమాదం లో మరణించడం చాలా బాధా కరమని, దురదృష్టకరమని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కోరి నాగరాజు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గురువారం సిఐటియు నాయకులతో కలిసి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మన్న మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి కోరి నాగరాజు మాట్లాడుతూ లక్ష్మన్న మృతికి సిఐటియు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తోందని, మరణించిన లక్ష్మన్న కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, అదేవిధంగా తక్షణ సహాయం గా 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ను అందించాలని, మరియు మరణించిన లక్ష్మణ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కాకిడి శర్మ తదితరులు పాల్గొన్నారు.






# వస్తినమ్మ... పోతినమ్మ...




- విధులకు డుమ్మా కొడుతున్న అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ అరుణిమ..
- మధ్యాహ్నం 12 గంటలకు రావడం 3 గంటలకు వెళ్లడం..
- రూ 3 లక్షల వేతనం తీసుకుంటున్న.. విధుల పట్ల నిర్లక్ష్యం..
- బయోమెట్రిక్ పనిచేయకుండా చేసిన వైనం...

**అనంతపురం, మేజర్ న్యూస్ :** అనంత విద్యుత్ శాఖలో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. అనంతపురం జిల్లా రాయదుర్గంలో పనిచేస్తున్న అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ అరుణిమ వ్యవహారం ఇప్పుడు ఆ శాఖలో చర్చనీయాం శంగా మారింది. నెలకు దాదాపు రూ 3 లక్షల వరకు వేతనం తీసుకునే అధికారిని విధుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఉదయం 10 గంటల లోపు కార్యాలయానికి రావలసిన ఆమె మధ్యాహ్నం 12 గంటలకు రావడం మూడు గంటలకే వెళ్లిపోవడం పరిపాటిగా మారింది. అది కూడా వారంలో రెండు మూడుసార్లు మాత్రమే కార్యాలయానికి వస్తున్నట్లు రాయదుర్గం విద్యుత్ శాఖ కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. అనంతపురంలోని ఆమె భర్తతో పాటు సొంత వ్యాపారాలు చూసుకుంటుంది. ఇదే అధికారిని రాయదుర్గానికి బదిలీ కాకముందు ఈ ఆర్ ఓ వెస్ట్ అనంతపురంలో కిందిస్థాయి అధికారులు సిబ్బందిని సమయపాలన విషయంలో వేధింపులకు గురి చేశారు. తనకైతే ఒక రూల్, ఇతరులకు అయితే మరొక రోడ్ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. అయితే ఆమె ఎందుకు ఆలస్యంగా వస్తోంది.. ఆ కార్యాలయంలో బయోమెట్రిక్ మిషన్ లేదా అంటే ఉందనే చెప్పాలి. అయితే అది పనిచేయక నెలలు గడవడమే విశేషం. బయోమెట్రిక్ మిషన్ పనిచేయకుండా నెలలు గడుస్తున్నా ఎందుకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.. అసలు అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ అరుణిమా పై ఉన్నత అధికారులకు ఎందుకంత ఉదాసీనతో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిస్తారా లేదా..?

### పాడి పరిశ్రమకు తోడ్పాటు అందించడమే లక్ష్యంగా...

# గోకులం షెడ్లు మంజూరు

### నెరమెట్లలో పశువుల పెంపకం షెడ్డు ప్రారంభించిన ఎంపీడీవో రవి ప్రసాద్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను మెరుగుపరిచి రైతులను ఆదుకునే దిశగా కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని, అందులో భాగంగానే పశు పోషణకు మరింత తోడ్పాటు అందించేందుకు గోకులం షెడ్ల నిర్మాణానికి మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్, ఉపాధి ఏపీవో విమల తెలిపారు. గురువారం మండల పరిధిలోని నెరమెట్లలో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న గోకులం షెడ్డును ఎంపీడీవో రవి ప్రసాద్ ఏపీవో విమల ,తెదేపా నాయకులు వన్నా రెడ్డి తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. గ్రామంలోని పాడి రైతు మంగలి జగన్నాథ్ నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న పశువుల షెడ్డును ఎంపీడీవో రవి ప్రసాద్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించగా, ఏపీ ఓ విమల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు వన్నారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు పశు పోషణలో రైతులు రాణించాలని కూటమి ప్రభుత్వం పశు పోషకులకు గోకులం షెడ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. పశు పోషకులు 4 నుంచి 6 గేదెలు పోషించేందుకు షెడ్ల నిర్మాణానికి మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 90 శాతం నిధులు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. లబ్ధిదారు కేవలం 10శాతం నిధులు వెచ్చించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వం మండల వ్యాప్తంగా 48 గోకులం షెడ్లు మంజూరు చేసిందని, లబ్ధిదారులు పశువుల షెడ్డును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రవి ప్రసాద్ సూచించారు. గోకులం షెడ్డు మంజూరుకు కృషిచేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు కు లబ్ధిదారు మంగలి జగన్నాథ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సతీష్ కుమార్, తెదేపా నాయకులు లక్ష్మీనారాయణ, జె. భీమప్ప, వీఆర్వో నారాయణస్వామి, ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి బాల వెంకటేశులు, సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ కృష్ణయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున, డిజిటల్ అసిస్టెంట్ ఎర్రి స్వామి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు గంగాధర్, మహిళా పోలీస్ రాజేశ్వరి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

### కూడేరు మండలానికి

# రెగ్యులర్ ఎంఆర్ఓను నియమించండి

### సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్




**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలానికి రెగ్యులర్ ఎంఆర్ఓ ను నియమించాలని కూడేరు మండలంలోని సిపిఎం పార్టీ ఆఫీస్ నందు గురువారం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ కూడేరు మండలంలో రెగ్యులర్ ఎంఆర్ఓ లేక మండలంలోని ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు గత వారం రోజుల నుండి బీసీ కార్పొరేషన్ ఎస్సీ కార్పొరేషన్ వివిధ రుణాల కోసం క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్ల సంతకాల కోసం దూర ప్రాంతాల నుండి మండల ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర పడిగాపులు కాస్తున్నారన్నారు. తక్షణమే ఆర్థిక శాఖ మంత్రివర్యులు జోక్యం చేసుకొని కూడేరు మండలానికి రెగ్యులర్ ఎమ్మార్వో ను నియమించి స్థానిక సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని కోరుతున్నామన్నారు. భూ సమస్యలు పరిష్కరించి సాగుదారులకి ఆన్లైన్లో తొలగించిన రైతులను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని సాగులో ఉన్న రైతులకు సాగు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వం చెప్పిన విధంగా ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం మూడు సెంట్లు ఇచ్చి ఇల్లు మంజూరు చేయాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కరీం సాబ్, మండల సహాయ కార్యదర్శి వెంకటేషులు, మండల నాయకులు మల్లికార్జున, వీరప, సూరి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన దండు శ్రీనివాసులు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం ఆకులేడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వడ్డే నాగరాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆ కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు.వారికి మనో ధైర్యాన్ని కల్పించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఎల్లప్పుడు టిడిపి పార్టీ వారి కుటుంబానికి అండగా నిలుస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వడ్డే నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

### – జిపిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు జి. మల్లికార్జున నాయక్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 9వతేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు అనంతపురం పట్టణంలో ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహిస్తున్నట్లు గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి. మల్లికార్జున నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రంలో పెరిగిన గిరిజన జనాభాకు అనుగుణంగా గిరిజనుల రిజర్వేషన్ శాతం 6 నుండి 12 శాతాన్ని పెంచాలని, మైదాన ప్రాంత గిరిజనుకు రాజకీయంగా ప్రాధాన్యం ఉన్న నామినేటెడ్ పదవులను కేటాయించాలని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ 3,900 కోట్లు బకాయిలను వెంటనే విడుదల చేయాలని,గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లక్ పోస్టులను వెంటనే భర్తీ చేసి, గిరిజన గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని రాష్ట్రవ్యాప్తంగా పటిష్టంగా అమలుపరచాలని గిరిజనుల సమస్యల సాధనకై ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు జి.మల్లికార్జున నాయక్ తెలిపారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి రాజకీయ పార్టీలకు అతీతంగా గిరిజన సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు,మరియు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు.

## రైతు దండు శివయ్యకు ఆర్థిక సాయం

### – టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రాప్తాడుకు చెందిన రైతు దండు శివయ్యకు చెందిన గడ్డివాములు బుధవారం అగ్నికి ఆహుతవడంతో టిడిపి మండల ఇన్చార్జి ధర్మవరం మురళి గురువారం రాప్తాడుకు వచ్చి దండు శివయ్య, మంజుల దంపతులకు రూ. 20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు బాధితులకి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా జరిగిన నష్టానికి ప్రభుత్వం ద్వారా నష్ట పరిహారం త్వరితగతిన మంజూరయ్యేలా చొరవ తీసుకుంటామని ధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, జూటూరు రామకృష్ణ, సర్పంచ్ సాకే తిరుపాలు, తెలుగు యువత రాజశేఖర్ రెడ్డి, మూలింటి బీరన్న, గోనిపట్ల శీనా, హంపాపురం జయప్ప, సీసీ రాము, పాలచెర్ల ముత్యాలు, దండు మురళీ, రామనేపల్లి రాము, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ, డీలర్లు దండు నరేంద్ర, సూరీ,నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దండి

### – జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఉదయ్ భాస్కర్

### – సూపర్ కింగ్స్ చెస్ అకాడమీని ప్రారంభించిన డి ఎస్ డి ఓ, ప్రముఖ వైద్యురాలు సుప్రజ




**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** నగరంలోని సాయి నగర్ రెండవ క్రాస్ లో సూపర్ కింగ్స్ చెస్ అకాడమీ బ్రాంచ్ 2 ను జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఉదయ్ భాస్కర్, ప్రముఖ వైద్యురాలు వర్ష హాస్పిటల్ డాక్టర్ సుప్రజ గురువారం ఉదయం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్ కింగ్స్ చెస్ అకాడమీ ద్వారా జిల్లా నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్న అంశానికి సంబంధించి కోచ్ హుస్సేన్ ఖాన్ ను ప్రత్యేకంగా వారు అభినందించారు. జిల్లా కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పేలా ప్రత్యేకంగా రెండవ బ్రాంచ్ ను ప్రారంభించడం చాలా గర్వకారణం అని కొనియాడారు. చిన్న పెద్ద తేడా లేకుండా క్రీడలలో రాణించడం ద్వారా వారి మేధోశక్తిని పెంపొందించుకునేందుకు ఎంతగానో తోడ్పాటు లభిస్తుందని పిలుపునిచ్చారు. చెస్ క్రీడా ద్వారా అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అవకాశాలు మెరుగుగా ఉంటాయని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రుల సహకారం చాలా అవసరమని పిలుపునిచ్చారు. క్రీడాకారులు ఒకరోజు ఒక వారం ఒక నెలలో తయారు కారని వారు నిరంతర శ్రమతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినప్పుడే అంతర్జాతీయ స్థాయికి వారు చేరుకుంటారని తెలిపారు. ఇలాంటి కోచింగ్ సెంటర్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.